ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 375 Telephone : 1343

చందాలు

	సంవత్సరానికి	షష్ఠాంశానికి
	రూ. న.పై.	రూ. న.పై.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

మేనేజరు, ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ప్రాసెస్ బ్లాకులు
అఫ్‌టోన్ లైన్ బ్లాకులు సకాలంలో చేసిఇవ్వగలము
ఆంధ్రజ్యోతి
పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 2 :: సంచిక 345 | విజయవాడ, జూన్ 19, 1962 మంగళవారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

"కాంగ్రెసును పటిష్ఠతరం చేయడమే నా తక్షణ కర్తవ్యం"

సంస్థలో యువకులకు, విద్యావంతులకు హెచ్చు ప్రాధాన్యమివ్వాలని శ్రీ సంజీవయ్య ఉద్ఘాటన

ముఠా తత్వాన్ని రూపుమాపడం లక్ష్యంగా భావిస్తున్నట్టు కాంగ్రెసు అధ్యక్షుని విశదీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 18—

కాంగ్రెసు సంస్థను పటిష్ఠం చేయడమే తన తక్షణ కర్తవ్యంగా భావిస్తున్నానని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

ఈ లక్ష్యసాధనకై కాంగ్రెసు సంస్థలో యువకులను, విద్యావంతులను ఇతోధికంగా చేర్చించవలసిందిగా కార్యకర్తలందరిని కోరగలనని ఆయన తెలిపారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, కాలేజీ విద్యార్థులలో సాధారణంగా కాంగ్రెసుపట్ల విముఖత్వంలేదని భావిస్తున్నామని చెప్పారు.

కాంగ్రెసు అధ్యక్షపదవికి తాను ఎన్నిక కావడంలో అర్థం యువకులకు సంస్థలో అధికప్రాముఖ్యం యివ్వడం అవసరమని భావించడమేనని. ఇదే అభిప్రాయం అన్ని స్థాయిలలోను ప్రతిబింబించాలని శ్రీ సంజీవయ్య స్పష్టం చేశారు.

కాంగ్రెసు సంస్థకు, లెజిస్లేటర్ పార్టీకి మధ్య సన్నిహిత సంబంధం వుండడానికి ఆంధ్రలో అమలులో పెట్టిన పద్ధతిని అన్ని రాష్ట్రాలు అవలంబించడం మంచిదని కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు.

ఈ రెండు శాఖలకు మధ్య పరస్పర సహకారం అత్యవసరమని ఆయన అన్నారు.

కాంగ్రెసు సంస్థలో ముఠా తత్వాలు వుంటే వాటిని అంతమొందించడమే తమ లక్ష్యంగా భావిస్తున్నామని ఆయన ఉద్ఘాటించారు.

సంస్థలో సభ్యులకు తమ అభిప్రాయాలను వెల్లడించుకోవాడికి స్వాతంత్ర్యం వున్నప్పటికీ సంస్థగాని, పార్టీగాని ఒక నిర్ణయం తీసికొన్న తర్వాత అందుకు సభ్యులందరు కట్టుబడి ఉండాలని. అట్టి నిర్ణయాన్ని తీసికొన్న తర్వాత కూడా బాహాటంగా దాన్ని ఖండిస్తూ ప్రచారం చేస్తే వారిని సంస్థనుంచి వెళ్ళగొట్టడం జరుగుతుందని ఆయన ఖచ్చితంగా చెప్పారు.

కిందటి ఎన్నికలలో కాంగ్రెసువాదులు కొందరు కాంగ్రెసు అధికార అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసినారని అఖిల భారత కాంగ్రెసు కార్యాలయానికి అనేకమైన ఫిర్యాదులు వచ్చాయని. వాటిని పరిశీలించిన తర్వాత తగు చర్యలను తీసికొంటారని ఆయన అన్నారు.

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో చేయబడిన వాగ్దానాలను ఎంతవరకు అమలుపరచడం జరిగినదో పరిశీలించే నిమిత్తం ఒక సంఘాన్ని నియమించాలన్న సూచన మంచిదేనని ఆయన అంగీకరించారు.

నదీజలాల సమస్య

నదీజలాల సమస్యపై తనవైఖరి గురించి ప్రశ్నించగా. అందరికీ న్యాయంచేకూర్చగలనని ఆయన హామీ నిచ్చారు.

మన రాష్ట్రంలో భూమి శిస్తు హెచ్చింపు ప్రతిపాదనపై అభిప్రాయాన్ని కోరగా. అభివృద్ధి కార్యక్రమాలు అనేకం మనం చేపట్టి నామని, అవన్నీ అమలుజరగాలంటే కొత్తవన్నులు అవసరమని. భూమి శిస్తు వివరాలను రాష్ట్రప్రభుత్వంవారు పరిశీలించాలని శ్రీ సంజీవయ్య తెలిపారు.

శాసనసభలో సభ్యత్వాన్ని వుంచుకుంటారా లేదా అని ప్రశ్నించగా. ఆ విషయమై తాను ఇంతవరకు ఎట్టినిర్ణయం తీసికోలేదని శ్రీ సంజీవయ్య బదులు చెప్పారు.

కొంతకాలం గడచిన తర్వాత తిరిగి రాష్ట్ర రాజకీయాలలో ప్రవేశిస్తారా అని ప్రశ్నించగా, అట్టి ఉద్దేశం తనకు లేదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య సమాధానమిచ్చారు.

పార్టీ సోషలిస్టు కార్యక్రమం

పార్టీ సోషలిస్టు కార్యక్రమాన్ని గురించి కాంగ్రెసు సభ్యులకు బోధించడానికి నిరంతరం కృషి చేయడం అవసరమని శ్రీ సంజీవయ్య చెప్పారు.

సోషలిస్టు కార్యాచరణ సమితిని ఏర్పాటు చేయాలన్న సూచనపై అభిప్రాయాన్ని కోరగా కాంగ్రెసు సంస్థలో అదొక ముఠాగా తయారు కాకపోతే హర్షదాయకమైనదేనని శ్రీ సంజీవయ్య అన్నారు.

వచ్చే జనరల్ ఎన్నికలకు పార్టీ కార్యక్రమం

మరొక ప్రశ్నకు కాంగ్రెసు అధ్యక్షుడు సమాధానమిస్తూ, దేశంలో రానున్న జనరల్ ఎన్నికలకు పార్టీ సంసిద్ధం అయ్యే కార్యక్రమాన్ని ఏప్రిలైనంత ముందుగా ప్రారంభించాలన్న ప్రధాని నెహ్రూ సూచనను అమలుపరచడానికి తాను శక్తివంచన లేకుండా కృషి చేయగలనని తెలిపారు.

కాంగ్రెసు సంస్థకు, లెజిస్లేటర్ పార్టీకి మధ్య సమన్వయం సాధించడానికి కాంగ్రెసు, లెజిస్లేటర్ పార్టీ కార్యవర్గం, ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గాల సంయుక్త సమావేశాలను నిర్ణీత కాలంలో ఏర్పాటు చేయడం తోడ్పడుతుందని ఆయన అన్నారు.

కాంగ్రెసు కమిటీల పునర్నిర్మాణం ప్రతిపాదన

జిల్లా, బ్లాకు, మండల, గ్రామస్థాయిలలో కాంగ్రెసు కమిటీలను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనగురించి తాను ఇంతవరకు పరిశీలించలేదని శ్రీ సంజీవయ్య చెప్పారు.

గ్రామస్థాయిని కాంగ్రెసు కమిటీలను ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేసిన సూచన మంచిదేనని. వాటిని ఏర్పాటుచేయడానికి కాంగ్రెసు నియమావళిని సవరించవలసిన అవసరం వున్నదని తాను భావించడంలేదని శ్రీ సంజీవయ్య వివరించారు.

కాంగ్రెసు కార్యదర్శులు

ప్రస్తుతం అఖిలభారత కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శిని ఏర్పాటుచేసే ఉద్దేశం లేదని కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు.

రాష్ట్రస్థాయిని జాతీయ సమైక్య సాధన సంఘాలు

రాష్ట్రస్థాయిని జాతీయ సమైక్య సాధన సంఘాలను ఏర్పాటుచేయడం ప్రయోజనదాయకమని శ్రీ సంజీవయ్య అన్నారు.

జాతీయ సమైక్య సాధనలో అన్ని రాజకీయ పక్షాల ప్రయత్నాలు సహకారాన్ని కోరుతున్నామని ఆయన స్పష్టం చేశారు.

శ్రీ బూర్గుల రామకృష్ణారావు

పోటీలేకుండా రాజ్యసభకు ఎన్నిక

హైదరాబాద్, జూన్ 18— ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి రాజ్యసభకు జరిగిన ఉపఎన్నికలలో ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు పోటీలేకుండా ఎన్నికైనట్టు నేడిక్కడ ప్రకటించారు. నామినేషన్‌ల ఉపసంహరణల గడువు నేటితో ముగిసింది.

కేంద్ర రేడియో, సమాచారశాఖమంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడం వల్ల ఈ ఉపఎన్నిక జరిగింది.

మాల్దా కాల్పులపై పాకిస్తాన్ వైఖరి

మామూలు సరిహద్దు సంఘటనేనని వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 18 — తూర్పు ఇండియాలోకి ప్రవేశిస్తున్న సంథాల్ శరణార్థులపై తూర్పు పాకిస్తాన్ పోలీసులు జరిపిన కాల్పులు మామూలు సరిహద్దు సంఘటన అని, దానికి మతవిషయాలకు సంబంధం లేదని పాకిస్తాన్ ప్రభుత్వం వాత్సల్యనించింది

ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఈ సమాచారాన్ని లోక్ సభకు తెలియజేస్తూ, సంథాల్ శరణార్థులు సరిహద్దు ఎందుకు దాటగోరారో తమకు తెలియలేదని. పాకిస్తాన్ అధికారులు పేర్కొన్నట్టు చెప్పారు.

ఈ సంఘటనపై పాకిస్తాన్ కథనాన్ని ఆ దేశం హైకమిషనర్ శ్రీ హిలాలీ కామన్వెల్త్ కార్యదర్శి శ్రీ గుండేవియాకు నేడు తెలియజేసినట్టు శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

సమష్టి మార్కెట్‌పై ఇండో-బ్రిటిష్ మంత్రుల చర్చల సమాప్తి

—వాటి ధోరణి పట్ల శ్రీ శాండిస్ సంతృప్తి

న్యూఢిల్లీ, జూన్ 18 —

యూరోపియన్ సమష్టి మార్కెట్‌పై ఇండియా, బ్రిటన్‌ల మధ్య మంత్రుల స్థాయిలో జరుగుతున్న సంప్రదింపులు నేటితో సమాప్తమయ్యాయి. ఈ చర్చలపట్ల తాము చాలా సంతృప్తి చెందామని బ్రిటిష్ మంత్రి శ్రీ డంకన్ శాండిస్ ప్రకటించారు.

శ్రీ శాండిస్ నేడు ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనుభాయ్ షాలతో గంటసేపు చర్చలు జరిపారు.

ఈ చర్చలు సంతృప్తికరంగా వున్నాయని, రేపు ఒక ప్రకటన వెలువడుతుందని ఆయన సమావేశానంతరం విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

మంత్రుల సమావేశానికి ముందు ఉభయదేశాల అధికారులు రెండుగంటల సేపు సమావేశమయ్యారు. వీరు తిరిగి సాయంత్రం కలుసుకొంటారు.

ఈ చర్చల వివరాలు, ఇండియా ఎగుమతులను రక్షిత కల్పించే విషయంలో తీసుకోవలసిన చర్యలపై ఎక్కువ అంగీకారం కుదిరిందని తెలుస్తున్నది.

బ్రిటన్ సమష్టి మార్కెట్‌లో చేరిన తరువాత ఇండియా ఎగుమతులకు రక్షణ కల్పించవలసిన అవసరతను గురించి బ్రిటన్, సమష్టి మార్కెట్ దేశాలకు నచ్చచెప్పడానికి ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ లండన్, బ్రస్సెల్స్, పారిస్, రోమ్‌లు సందర్శిస్తారు

ఇండియా విదేశ వ్యవహారం పరిస్థితిపై కూడా ఆయన ఆయా రాజధానులలోని అధికారులతో చర్చిస్తారు. శ్రీ దేశాయ్ ఇంగ్లండ్‌లో ఉన్నప్పుడు చేపట్టిన లండన్ పర్యటన చేస్తారు.

అసెంబ్లీ బడ్జెట్టు సమావేశం ప్రారంభం

నదీజలాల సమస్యపై ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, జూన్ 18 — ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెటు సమావేశం నేటి సాయంత్రం ఇక్కడ ప్రారంభమైనది.

కృష్ణ, గోదావరి నదీజలాల సమస్యను ట్రిబ్యునల్‌కు పంపాలని మెనూరు ప్రభుత్వం కేంద్రానికి సూచించినట్టు తమవద్ద అధికారపూర్వకమైన సమాచారం లేదని శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సమాధానం చెప్పారు.

తృతీయ ప్రణాళికా కాలంలో ఆంధ్రలో అదనపు పన్నుల ద్వారా 45 కోట్ల రూపాయలు సేకరించడం జరుగుతుందని ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

కృష్ణాజిల్లాలో ఒకేరోజున పెక్కు అగ్నిప్రమాదాలు

వుయ్యూరులో ఒక వృద్ధురాలి మృతి; 150 యిళ్లు దగ్ధం, 20 పుట్ల ధాన్యం నష్టం

ఆరుగొలను, కైకలూరు, కలవపాముల గ్రామాలలోకూడా అగ్నిప్రమాదాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జూన్ 18

కృష్ణా జిల్లాలో నేడు పెక్కు గ్రామాలలో అగ్నిప్రమాదాలు సంభవించాయి

వుయ్యూరులో ఉదయం 9 గంటలకు జరిగిన ఘోరమైన అగ్నిప్రమాదంలో ఒక వృద్ధురాలు మరణించింది. 150 యిళ్ళు తగులబడి పోయాయి. నలభై పశువులు మంటలలో కాలి చచ్చిపోయాయి.

వుయ్యూరులో రెండువందల బస్తాల ధాన్యంకూడా వరహరామ ప్రీతి అయింది.

బెజవాడ, బందరు పట్టణాల నుంచి అగ్నిమాపక దళాలు వెళ్ళాయి. ఈ దళాలు నేటి సాయంత్రం 4½ గంటలకు కూడా మంటలను ఆర్పుతూనే వున్నవని తెలియ వచ్చింది.

జిల్లా మైనర్ ఆఫీసర్ డి. హెచ్. రంగారావు విజయవాడ ఆఫీసర్ ఇన్‌చార్జి శ్రీ కె. జి. శాస్త్రి వుయ్యూరులో మంటలను ఆరుపులో చెట్టడానికి ప్రయత్నిస్తున్నారు.

ఈ అగ్నిప్రమాదం కారణంగా లక్షయాభై వేల నష్టం వాటిల్లినదని అంచనా వేస్తున్నారు.

ఇవాళ ఆరుగొలనులో కూడా అగ్నిప్రమాదం సంభవించింది. విజయవాడలో ఆ సమయానికి అగ్నిమాపక దళాలు లేకపోవడంవల్ల ఏలూరునుంచి అక్కడికి అగ్నిమాపకదళం వచ్చిందని తెలుస్తున్నది.

నేడు కైకలూరు, కలవపాములలో కూడా అగ్నిప్రమాదాలు జరిగినవని తెలియవచ్చింది.

అమెరికాచే మరొక అణ్వస్త్ర పరీక్ష

వాషింగ్టన్, జూన్ 17— పసిఫిక్ ప్రాంతంలో తాను జరుపుతున్న అణ్వస్త్ర పరీక్షల సందర్భంగా అమెరికా నేడు మరొక వాతావరణ అణ్వస్త్ర పరీక్షను నిర్వహించింది.

పంజాబ్‌రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధి

పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వం సమగ్ర చర్యలను తీసుకొంటున్నట్టు ఒక ప్రకటన తెలిపింది.

అణ్వస్త్ర నిషేధంపై ఒప్పందం

వెంటనే జరగవలెనని కెన్యాబా, పోలెండ్‌ల విజ్ఞప్తి

హవానా, జూన్ 18— ప్రపంచంలోని అన్ని దేశాలలోను వారి సాంఘిక వ్యవస్థతో నిమిత్తంలేకుండా శాంతియుత సహజీవనం నెరపడానికి తాము సుముఖంగా వున్నట్టు క్యూబా, పోలెండ్ దేశాలు నిన్న ప్రకటించినవి.

పోలెండ్ విదేశాంగ మంత్రి ఆడమ్ రప్పాకి ఇక్కడనుంచి వెళ్ళిన తర్వాత విడుదలచేసిన సంయుక్త ప్రకటనలో ఈ విధంగా తెలియజేశారు. అణ్వస్త్రాల నిర్మూలనపై అంతర్జాతీయ ఒడంబడిక కుదరవలెనని కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

వార్సా కూటం 'నాటో' కూటం రాజ్యాల మధ్య నిర్యుద్ధ ఒడంబడిక జరిగితే సత్వరితాలు ఉండగలవని కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అణ్వస్త్ర రహిత మండలాలు ఏర్పాటు చేయవలెనన్న ప్రతిపాదనను తాము బలపరుస్తామని ఆ ప్రకటనలో తెలియజేశారు. అటువంటి మండలాలు మధ్య ఐరోపాలోను, ఆఫ్రికాలోను అవసరమని ఆ రాజ్యాలు తమ సంయుక్త ప్రకటనలో వివరించినవి.

ఈ సంయుక్త ప్రకటనపై పోలెండు విదేశాంగ మంత్రి ఆడమ్ రప్పాకి, క్యూబా విదేశాంగమంత్రి రౌల్ సంతకాలు చేశారు.

ఇండో-పాక్ సరిహద్దు ప్రాంతాల రక్షణకు తగు కట్టుదిట్టాలు

—పూర్తిగా జరిగినవని నెహ్రూ హామీ

న్యూఢిల్లీ, జూన్ 18—

పాకిస్తాన్‌తో మనకున్న సరిహద్దును పటిష్ఠంగా పరిరక్షించడం జరుగుతున్నదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు లోక సభలో ప్రకటించారు.

అయితే, అత్యంత సక్రమంగా నిర్వహించబడే సంసారాలలో లాగే, కట్టుదిట్టంగా కాపలాపెట్టబడవున్న సరిహద్దులలో కూడా దుస్సంఘటనలు జరగవచ్చునని ఆయన అన్నారు.

పాకిస్తాన్ తన సేనలను సమీకరిస్తుండడం దృష్ట్యా త్రిపురా విభాగంలో పాకిస్తాన్‌తో వున్న సరిహద్దును రక్షించాడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొన్నదా అని శ్రీ హేమ్ బారువా అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన పై విధంగా అన్నారు.

అంతకు పూర్వం శ్రీ భక్తదర్శన్ అడిగిన ప్రశ్నకు ఉపరక్షణ మంత్రి శ్రీ డి. ఆర్. చవాన్ సమాధానమిస్తూ, త్రిపుర-పాకిస్తాన్ సరిహద్దులో, పాకిస్తాన్ తన బలాలను పటిష్ఠం చేస్తున్నట్టు వార్తలు వచ్చాయని తెలియజేశారు.

ఈ విషయంపై చర్చించాలని ఇరు పక్షాలకు చెందిన స్థానికాధికారులు అనుకొంటున్నారని ఆయన అన్నారు.

రక్షణశాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె. రఘురామయ్య అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ప్రభుత్వానికి అందిన సమాచారంబట్టి పాకిస్తాన్ పైని నది ఎగువభాగంలోని అల్పాప్రాంతంలో తన సేనలలో కొన్నింటిని సమీకరించినట్టు తెలిసిందని వెల్లడించారు.

ఇండియా సైన్యాలు అప్రమత్తులుగా వున్నాయని ఆయన ఉద్ఘాటించారు.

రక్షణమంత్రి ప్రస్తుతం దేశంలో లేనందున రక్షణశాఖను ఎవరు నిర్వహిస్తున్నారని శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నించగా, వర్గీయత్వాన్నయ ఏర్పాట్లను తీసుకొనవలసిన బాధ్యత వర్గీయత్వ వ్యవహారమని చెబుతూ స్పీకర్ వర్గీకరణకు అనుమతించలేదు.

ఇండో-నేపాల్ సరిహద్దు సంఘటన

లోకసభలో ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 18-జూన్ 11వ తేదీన నేపాల్ భూభాగంనుంచి వచ్చిన ఒపాకి గుండు తగిలి ఇండో-నేపాల్ సరిహద్దుకు ఇవతలివైపున పనిచేసుకొంటున్న భారతీయుడు గాయపడ్డాడని. ఆతనిని బెట్టాయ్ ఆసుపత్రిలో చేర్చారని విదేశ వ్యవహారాల స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు లోకసభలో తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన ఆదనపు సాయుధ పోలీసులను నియమించిందని, ఇండో నేపాల్ సరిహద్దును పటిష్ఠంగా కావలాకాయడానికి గట్టిచర్యలు తీసుకొనడం జరిగిందని ఆమె చెప్పారు.

ఈ సంఘటనను దృఢపరచవలసిందిగా కోరుతూ శ్రీఖీదీ మిశ్రా అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానమిస్తు, పైవివరాలు తెలిపారు.

ప్రధానమంత్రి శ్రీనెహ్రూ ఆ సంఘటనను గురించి వివరిస్తు ఇండియా భూభాగంలో ఎట్టి గొడవలు జరగలేదని నేపాల్ పోలీసులు, తిరుగుబాటు దారులకు మధ్య సంఘటన నేపాల్ సరిహద్దులోనే జరిగిందని చెప్పారు.

ఒక తుపాకి గుండు తప్పిపోయి మన భూభాగంలోకి వచ్చిందని ఆయన వెల్లడించారు.

వియంటియన్‌కు కమ్యూనిస్టు గెరిల్లాల రాక

ప్రిన్స్ సువర్ణ ఫూమా రక్షణకు ఏర్పాటు

విఝుంటియన్, జూన్ — ప్రిన్స్ సువర్ణ ఫూమా, ప్రిన్స్‌సూఫానోవాంగ్ లేవు ఇక్కడకు రానున్న సందర్భంలో వారి రక్షణ బాధ్యతలు నిర్వహించడానికి 220 మంది కమ్యూనిస్టు గెరిల్లాలు నిన్న యిక్కడకు వచ్చారు.

వారు జార్ప్‌మైదానంనుంచి అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘానికి సంబంధించిన విమానాలలో వచ్చారు.

కొత్త మిశ్రమ మంత్రివర్గం నియామకం జరిగేముందు ప్రస్తుతం వున్న మిత్రవాద ప్రభుత్వం రాజీనామా సమర్పిస్తుందని జనరల్ ఫూమి నాసవాన్ చెప్పారు.

లావోస్‌రాజు సవంగ్‌వతన్ లువాంగ్ ప్రభాంగ్‌నుంచి నిన్న యిక్కడకు వచ్చారు.

బొంబాయి, జూన్, 18— అక్రమంగా రవాణా చేస్తున్న సుమారు రెండు లక్షల అరవైవేల రూపాయలు విలువగల రెండు వేల తులాల బంగారాన్ని సర్దార్ పటేల్ అనే భారతీయ నౌక ఇంజిన్ గదిలో మొన్న బొంబాయి, కస్టమ్స్ అధికారులు కనుగొని స్వాధీనం చేసుకున్నారు. ఈ బంగారం ఎవరు తీసికొని వస్తున్నది తెలియలేదు. ఈ నౌక గోంబాయి పర్షియన్ అఖాతం దేశాల మధ్య ప్రయాణం చేస్తుంది.

బొకారో వద్ద ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం

పరిశీలనకు త్వరలో అమెరికా నిపుణులరాక

న్యూఢిల్లీ, జూన్ 18—బొకారో వద్ద నిర్మించనున్న ఉక్కుఫ్యాక్టరీ సాంకేతిక, ఆర్థిక పరిశీలన నిమిత్తం, అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ పంపిన ఉక్కు నిపుణుల బృందం జూన్ 21వ తేదిన ఇండియా రానున్నది.

ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి సి. సుబ్రహ్మణ్యం నేడు ప్రశ్నోత్తర కాలంలో లోకసభలో వెల్లడించారు.

అమెరికానుంచి ఏ విధమయిన సహాయం లభ్యం కానిచో, ప్రభుత్వం బొకారో కర్మాగారాన్ని నిర్మించ గలదా అని శ్రీ ఎం. కె. కుమారన్ ప్రశ్నించగా, మంత్రి తప్పకుండా నిర్మించ గలమని అన్నారు.

ఈ ఫ్యాక్టరీ నిర్మాణం కృషిని ప్రారంభించినట్టు, ఇండియా సహాయ దారులతో సంప్రదించి, ఒక విస్తృత ప్రణాళికను రూపొందించినట్టు, స్థల సేకరణ వంటి ప్రాథమిక కృషి ప్రారంభమైనట్టు మంత్రి వెల్లడించారు.

బొకారో ఫ్యాక్టరీ నిర్మాణానికి సహాయం చేసే విషయంలో అమెరికావారు వెనుకాడుతున్నారనడం నిజం కాదని. అంతేగాక, అర్థిక సలహా, ఇతర విషయాలు ఫ్యాక్టరీ నిర్మాణానికి అనుకూలమయినట్టయితే వారు అన్ని విషయాన్ని చూడాలని మాత్రమే భావించారనియాన వెల్లడించారు.

బ్రిటిష్ కామన్‌వెల్త్ మంత్రి శ్రీ డంకన్ శాండిస్ మొన్న ఢిల్లీలో ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌ను కలుసుకొన్నప్పటి చిత్రం

లోకంతీరు

"ఎందుకురా అంత పెద్ద విచారం పడిస్తావ్! పరీక్ష డిక్కీ కొట్టడం నీకు అలవాటు అయిపోయిందిగా! మరి నీ ఈ పోజు దేనికి

1962 జూన్ 19 మంగళవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ పాడ్యమి
పాడ్యమి: ఉ॥ 6 20
విదియ: ఉ॥ 4-48
పూర్వాషాఢ: రా॥ 1-2
వర్జ్యం: మ॥ 11-4 నుంచి 12-37వరకు

* * *

1962 జూన్ 20 బుధవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ తదియ
తదియ: రా॥ 2-59
ఉత్తరాషాఢ: రా॥ 12-1
వర్జ్యం: ఉ॥ 8-42 నుంచి 10-14 వరకు
తె॥ 3-49 నుంచి 5-20 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

అకారణ ఆందోళన

సోవియెట్ విమానాల దిగుమతి విషయమై భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నదే కాని, సోవియెట్ కమ్యూనిజం దిగుమతి విషయమైకాదు. అయినా, కొన్ని పాశ్చాత్య రాజ్యాలు - ముఖ్యంగా బ్రిటన్, అమెరికాలు - మిన్నువిరిగి మీదపడబోతున్నట్టుగా ఆందోళన చెందడం దేనికో?

సోవియెట్ యూనియన్ నుంచి మిగ్ విమానాల కొనుగోలు ప్రతిపాదనను గురించి బ్రిటిష్ కామన్‌వెల్త్ సెక్రటరీ శ్రీ డంకన్ శాండీస్ భారత ప్రధానితో న్యూఢిల్లీలో ప్రత్యేకంగా చర్చించారు. ఈ విషయమై తన ప్రభుత్వం మిత్ర రాజ్యాలను సంప్రతిస్తున్నట్టుగా వాషింగ్టన్‌నుంచి ప్రెసిడెంట్ కెనెడీ ప్రకటించారు. బ్రిటిష్, అమెరికన్ పత్రికలలో ఈ విషయమై వ్యాఖ్యలు, విమర్శలు విశేషంగా వెలువడుతున్నాయి.

ఇదివరలో ఎన్ని దేశాల నుంచి ఎన్ని యుద్ధ విమానాలను మనం కొనలేదు? ఉదాహరణకు, బ్రిటన్‌నుంచి ఆవ్రో-748 జెట్ విమానాలను కొనలేదా? అప్పుడు లేని ఆందోళన ఇప్పుడు దేనికి?

పోనీ, ఇరుగుపొరుగు దేశాలపై ముట్టడికై చేస్తున్న సన్నాహాలలో ఒక భాగంగా కొత్త యుద్ధ విమానాలను ఖరీదు చేయడానికి మనం యత్నిస్తున్నామా? అట్టి ఆరోపణను బ్రిటన్, అమెరికాలైనా చేయలేవు.

కొత్తగా యుద్ధ విమానాలను మరి కొన్నింటిని ఖరీదు చేయవలసిన అగత్యం కలిగివుండకపోతే, మన ప్రభుత్వం ఎంతో సంతోషించి వుండేది తృతీయ ప్రణాళికకు కావలసిన పూర్తి పెట్టుబడికే మనకు ఒక దారికనబడ్డంలేదు. అయినప్పుడు రక్షణ శాఖకై అదనపు ఖర్చు చేయవలసిన పరిస్థితి ఏర్పడి వుండకపోతే మన ప్రభుత్వం నిజంగానే ఎంతో సంతోషించివుండేది.

తన సరిహద్దుల రక్షణ ఏ ప్రభుత్వానికైనా ప్రధాన బాధ్యత మాత్రమేకాదు, ప్రథమ కర్తవ్యం. ఈ కర్తవ్య నిర్వహణకే మన రక్షణ బలాలను, ప్రత్యేకించి, మన వైమానిక దళాన్ని మరింత శక్తిమంతమైన దాన్నిగా రూపొందించుకొనడం తక్షణావశ్యకతగా పరిణమించింది. ఇటీవల అమెరికా కొన్ని ఎఫ్ 104 ఫైటర్ విమానాలను పాకిస్తాన్‌కు దానం చేసింది. ఈ దానం తర్వాత ఢిల్లీ, బొంబాయి మొదలైన భారత నగరాలను తమ వైమానికదళం కావాలంటే క్షణంలో ధ్వంసం చేయగలదని కొన్ని పాక్ పత్రికలు హెచ్చరించడం జరిగింది. ప్రగల్భంకింద ఈ హెచ్చరికను త్రోసివేయడం భారత ప్రభుత్వానికి తగునా? అంతే చేస్తే, దేశరక్షణకు నిర్లక్ష్యం చేసినట్టే కాదా?

ఇదివరలో బ్రిటన్, ఫ్రాన్సు మొదలైన పాశ్చాత్య దేశాల నుంచి యుద్ధ విమానాలను ఖరీదు చేసినట్టే, ఇప్పుడు కూడా ఎందుకు చేయరాదని లండన్, వాషింగ్టన్‌లు ప్రశ్నిస్తున్నాయి. మనది సర్వస్వతంత్ర దేశం ఎక్కడ కోరితే అక్కడినుంచే మనం యుద్ధ విమానాలను, దేశరక్షణకై కావలసిన ఇతర సాధన సంపత్తిని సేకరించుకొంటాము. ఇది పూర్తిగా మన వీలుకు సంబంధించిన విషయం; మన నిర్ణయానికి లోబడిన విషయం. దీన్ని గురించి అభ్యంతరం చెప్పడానికి, ఆక్షేపణ తెలపడానికి ఏ రాజ్యానికీ ఎంతమాత్రం హక్కు లేదు.

ఈ సంగతి బ్రిటన్, అమెరికాలకు తెలియనట్టిది కాదు. అందువల్లనే తమ అభ్యంతరాన్ని, తమ ఆక్షేపణను సమర్థించుకొనడానికి ఒక కుంటి సాకును అవి వెదకుతున్నాయి. ఒక రకం యుద్ధ విమానాన్ని మన దేశంలో ఉత్పత్తి చేసుకొనడానికి బ్రిటన్ మనకు లైసెన్సు యిచ్చిందట. ఇప్పుడు రష్యా నుంచి ఇట్టి లైసెన్సునే మనం మరొక దానిని పొందితే, బ్రిటిష్ విమానాలకు సంబంధించిన సాంకేతిక వివరాలు, ఇతర రహస్యాలు రష్యాకు తెలియగల ప్రమాదం కలదట. ఇది అకారణ భయమని మన రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఆ మధ్య లోకసభలో స్పష్టం చేశారు. బ్రిటిష్ లైసెన్సుకింద మనం విమానాలను ఉత్పత్తి చేస్తున్నది కాన్పూరులో. రష్యా నుంచి లైసెన్సు పుచ్చుకొన్న పక్షంలో మిగ్ విమానాలను మరొక కేంద్రంలో ఉత్పత్తి చేస్తాము. ఈ కొత్త కేంద్రంలోని రష్యన్ సాంకేతిక నిపుణులను కాన్పూరుకు రానివ్వము; ఇదేవిధంగా కాన్పూర్‌లోని బ్రిటిష్ నిపుణులను కొత్త ఉత్పత్తి కేంద్రానికి పోనివ్వము అయినప్పుడు ఒకరి రహస్యాలు మరొకరికి తెలిసిపోయే ప్రమాదం ఎలా వస్తుంది?

యుద్ధ విమానాల ఉత్పత్తిలో బ్రిటిష్‌వారు మనతో పూర్తిగా సహకరిస్తే సోవియెట్ మిగ్ విమానాల విషయమై ఆలోచించవలసిన అగత్యమే కలిగేది కాదు. ధ్వనికంటె వేగంగా పయనించే ఫైటర్ విమానాన్ని మన సొంత డిజైన్ ప్రకారం మాదిరికి ఒకదాన్ని బెంగుళూరులోని మన హిందుస్తాన్ ఎయర్‌క్రాఫ్ట్ ఫ్యాక్టరీలో నిర్మించుకొన్నాము ఈ విమానంలో మనం ఉపయోగించినట్టి బ్రిస్టల్ ఆర్పెగస్ యింజనులు. ఇవి చక్కగానే పనిచేసినప్పటికీ, వీటికంటె మరింత శక్తిమంతమైనవి అవసరమని మన సాంకేతిక నిపుణులు భావించారు. బ్రిస్టల్ కంపెనీ తమ యింజనులను మరింత శక్తిమంతంగా రూపొందించాలంటే, అందుకు కొత్త పరిశోధనలను సాగించవలసి వుంటుందని, అది విశేష వ్యయ భారంతో కూడిన పని కాబట్టి, అందుకు తాను సిద్ధంగా లేనని తెలియజేసింది. అందుమీదటనే మిగ్ విమానాలను ఎందుకు ఖరీదు చేయరాదనే ఆలోచన మనకు కలిగింది.

మిగ్ విమానాలపైకి మన చూపు వెళ్లేసరికి పాశ్చాత్య రాజ్యాలపై ఖరిలో కొంత మార్పు రాకపోలేదు. అదివరలో మనం బేరం చేసినప్పుడు ఫైటర్ విమానానికి విపరీతమైన వెల నడిగినవారు చాలా వరకు దిగివచ్చారు. అయితే, వెల ఎంత ముఖ్యాంశమైనా, అంతకంటె ముఖ్యమైంది వెంటనే మనకు విమానాలు అందగలవా అనే విషయం, ఏ పాశ్చాత్య రాజ్యం రెండు, మూడేళ్ళలోపల విమానాలను మనకు సరఫరా చేయడానికి సిద్ధంగా లేదు.

మిగ్ విమానాలు కానివ్వండి; మరొకరకం విమానాలు కానివ్వండి; ఆదిలో కొన్నింటిని మాత్రమే కొనాలని, ఆ తర్వాత వాటి "స్పేర్ పార్ట్స్"ను, వీలైనంత త్వరలో వాటి యింజనులను మన దేశంలోనే ఉత్పత్తి చేసుకోవాలనడం మన లక్ష్యం. ఈ లక్ష్యాన్ని మనం నిర్వహించాలంటే, విమానాల నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక విషయాలన్నింటిని మనకు తెలియజేయడానికి, మనవారికి సాంకేతిక శిక్షణ నివ్వడానికి మనకు ఫైటర్ విమానాలను అమ్మే కంపెనీ,లేదా, దేశం ముందుకు రావాలి. శ్రీ కృష్ణమీనన్ పేర్కొన్నట్టు, పాశ్చాత్య దేశాలవారు ఈ విషయమై "తియ్యనికబుర్లు" చెప్పడమే తప్ప, మనతో పూర్తిగా సహకరించడానికి ఉత్సహించడం లేదు.

"ఫైటర్ విమానం ధ్వనికంటె వేగంగా పయనించగలదా, లేదా? అయితే, ఎంత వేగంతో? ఎంత యెత్తున?": ఈ ప్రశ్నలవలె దాని శతఘ్నులు ఎంత శక్తిమంతమైనవి? "గైడెడ్" ఆయుధాలను అది ప్రయోగించగలదా? అయితే, ఏపాటి శక్తిమంతమైన వాటిని? అట్టి ఆయుధం ఒక్కొక్కటి ఎంత ఖరీదు కాగలదు?" మొదలైన ప్రశ్నలు కూడా అతి ముఖ్యమైనవే. కొన్ని పాశ్చాత్య రాజ్యాలు ప్రస్తుతం వాడుతున్న ఒక్కొక్క "గైడెడ్" ఆయుధం ఖరీదు నాలుగున్నర లక్షలు మొదలుకొని, ఏడు లక్షల రూపాయలు! ఇంత వ్యయాన్ని మన దేశం భరించగలదా!

పాశ్చాత్య రాజ్యాల ఫైటర్ విమానాలతో పోల్చినప్పుడు సోవియెట్ మిగ్ విమానాలను చాలా చౌకగా ఉత్పత్తి చేసుకోవచ్చు. వాటి ఉత్పత్తి విషయంలో పూర్తి సహకారాన్ని సోవియెట్ యూనియన్ వాగ్దానం చేస్తున్నది. ఇంతేకాక, కొన్ని విమానాలను వెంటనే సరఫరా చేయడానికి అంగీకరిస్తున్నది.

ఈ కారణాలన్నింటిని పురస్కరించుకొని మిగ్ విమానాలను మనం ఖరీదు చేయడమే జరిగితే, అంతమాత్రం చేత మన అలీన విధానంలో ఏ విధమైన మార్పు రాదు; రాసక్కరలేదు. ఈజిప్టు అలీనరాజ్యమే. కొంతకాలంగా అది మిగ్ విమానాలను వినియోగిస్తున్నది. అయినా, దాని అలీన విధానం మారలేదుగదా! అమెరికా గోధుమ మనలను అమెరికా భక్తులను చేయడం లేదు. అదే విధంగా సోవియెట్ విమానాలు మనలను రష్యా భక్తులనుగా మార్చలేవు.

అయినా, పాశ్చాత్య రాజ్యాలు మిగ్ విమానాల కొనుగోలు ప్రతిపాదనపట్ల ఇంతగా ఆందోళన చెందడం దేనికో!



దుస్తుల మార్పు

"పాకిస్తాన్‌లో సైనిక శాసనాన్ని ఉపసంహరించారు"—వార్త("టైమ్స్ ఆఫ్ ఇండియా" సౌజన్యంతో)

యుద్ధ ప్రమాదాన్ని తొలగించడానికి అలీన రాజ్యాల కృషి

- కాసబ్లాంకా రాజ్యాల అభినందనలు

కయిరో, జూన్ 18

అంతర్జాతీయ పరిస్థితి మెరుగుపడిందని కాసబ్లాంకా రాజ్యాలు నిన్న ఒక ప్రకటనలో పేర్కొన్నవి. యుద్ధప్రమాదాన్ని తొలగించడానికి అలీనరాజ్యాలు చేస్తున్న కృషికి వాటిని అభినందించాయి.

కయిరో రాజకీయసంఘం సమావేశం ముగిసిన తర్వాత కాసబ్లాంకా రాజ్యాలు విడుదలచేసిన తుదిప్రకటనలో బెల్‌గ్రేడ్‌లో అలీన రాజ్యాల శిఖరాగ్రసభ జరిగినతర్వాత అంతర్జాతీయపరిస్థితులలో వచ్చిన మార్పుపట్ల ఈ రాజ్యాలు తమ సంతృప్తిని వ్యక్తపరచినవి.

ప్రాక్పశ్చిమ రాజ్యాలమధ్య అవగాహనకు అలీన రాజ్యాలు ఒక వాతావరణాన్ని సృష్టించినవని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కాసబ్లాంకా గ్రూప్‌లో ఈ క్రింది రాజ్యాలకు సభ్యత్వం ఉంది. ఘనా, గినీ, మొరాకో అరబ్ రిపబ్లిక్, ఆల్జీరియా విప్లవ ప్రభుత్వం మాలి.

ఆఫ్రికా దేశాల సమస్యలపై కాసబ్లాంకా రాజ్యాలు ఈ క్రింది సూచనలు చేసినవి.

మారిషేనియా-మారిటేరియన్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి మొరాకో ప్రభుత్వం తీసుకొనే చర్యలను కాసబ్లాంకా రాజ్యాలు పూర్తిగా బలపరుస్తాయి.

ఇజ్రాయల్ - సాంకేతిక ఆర్థిక సహాయాన్ని అందజేస్తానని హామీ లివ్వడం ద్వారా ఇజ్రాయల్ ఆఫ్రికన్ దేశాలలో చొచ్చుకొనిరావలెనని ప్రయత్నిస్తున్నదని, ఆ విషయంలో ఆఫ్రికన్ దేశాలు జాగ్రత్తగా వుండవలెనని కాసబ్లాంకా రాజ్యాలు హెచ్చరించినవి.

కాంగో-కాంగో సమైక్యానికి స్వాతంత్ర్యానికి తమ పూర్తిసహకారాన్ని అందజేస్తామని కాసబ్లాంకారాజ్యాలు పునరుద్ఘాటించినవి. ఆ లక్ష్యసాధనకు ఐక్యరాజ్యసమితి గట్టిచర్యలు తీసుకొనవలెనని ఆ రాజ్యాలు కోరినవి. కాంగోలోని విదేశీయులను బహిష్కరించాలనికూడా ఆ రాజ్యాలు సూచించినవి.

రువాండా ఉరుండి-రువాండా ఉరుండి స్వాతంత్ర్యానికి సమితి చేసిన క్రియిని ఆ రాజ్యాలు బలపరిచాయి. ఆ ప్రాంతం నుంచి బెల్జియన్ సైనికదళాలను ఖాళీచేయించవలెనని కూడా కాసబ్లాంకారాజ్యాలు కోరినవి

అంగోలా

అంగోలాలో పోర్చుగీస్ సామ్రాజ్యవాదులు అనుసరిస్తున్న దమననీతిని కాసబ్లాంకా రాజ్యాలు గర్హించినవి, అంగోలా విమోచనోద్యమానికి సహాయం చేయవలెనని ఆ రాజ్యాలు అర్థించినవి.

రొడీషియా, న్యాసాలాండ్-ఈ ప్రాంతాలలో ప్రజలకు తమ దేశ భవిష్యత్తును నిర్ణయించుకొనడానికి హక్కు వుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ దేశాల ప్రజలు స్వాతంత్ర్యసాధనకు అవసరమయిన పటిష్టమయినచర్యలు తీసుకొనవలెనని కాసబ్లాంకా రాజ్యాలు అర్థించినవి.

దక్షిణాఫ్రికా

నైఋతి ఆఫ్రికాలోను అధిపత్యాన్ని స్థాపించుకొనడానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న సామ్రాజ్యవాదపు పెత్తుగడలపట్ల కాసబ్లాంకా రాజ్యాలు నిరసన వ్యక్తపరిచాయి. ఆ ప్రాంతం సమైక్యంగా వుండాలని ఆ రాజ్యాలు తమ ప్రకటనలో పక్కాణించినవి.

అల్జీరియా ప్రజలు విజయం సాధించినందుకు కాసబ్లాంకా రాజ్యాలు తమ హర్షం వెలిబుచ్చినవి.

కంపెనీల వార్షిక నివేదికలు

రిజిష్ట్రార్లకు కేంద్రం ఆదేశాలు

న్యూఢిల్లీ, జూన్ 17— కంపెనీల వార్షిక నివేదికలను సక్రమంగా పరిశీలన జరిపే నిమిత్తం కంపెనీల చట్టం నిర్వాహణ శాఖ, కంపెనీల రిజిష్ట్రార్లకు వివిధ ఆదేశాలను ఇచ్చింది.

ఆడిట్ నివేదికలో ఆడిటర్లు సూచించే ముఖ్యాంశాలను ప్రత్యేకంగా పరిశీలన జరుపవలసిందిగూడా ఈ శాఖ రిజిష్ట్రార్లకు తెలియజేసింది.

కంపెనీల చట్టంలో చట్టాన్ని అతిక్రమించిన విషయాలు ఏవైనా వున్నపక్షంలో వాటిపై వ్యాఖ్యానించడం ఆడిటర్ల బాధ్యతయని కంపెనీల చట్టం నిర్వహణశాఖ ప్రకటించింది.

ఆరుగురు బందిపోటుల కాల్చివేత

జబల్‌పూర్ సమీపంలో

జబల్‌పూర్, జూన్ 17— సాగర్ జిల్లాలోని బిల్కా గ్రామం వద్ద గత శుక్రవారంనాడు పోలీసులకుబందిపోటు దొంగలకు మధ్య జరిగిన సంఘర్షణలో పేరుపొందిన బందిపోటు గంగారామ్‌అహిర్, అతని అనుయాయులు ఆరుగురు మృతిచెందారని నేడిక్కడ తెలియవచ్చింది.

దోపిడీ జరిపే ఉద్దేశ్యంతో బందిపోటు దొంగలు బిల్కా గ్రామంలోనికి ప్రవేశించారని, ఈ విషయం తెలిసినవెంటనే సాయుధ పోలీసులు ఆ గ్రామానికి వెళ్ళగా ఉభయుల మధ్య పోరాటం జరిగినదని, దానిలో బందిపోటులు, పోలీసుకాల్పులకు మరణించారని ఒక ప్రకటన వెలువడింది.

శ్రీ గాల్‌బ్రేత్ తిరిగి న్యూఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, జూన్, 18— అమెరికా రాయబారి శ్రీ జె. కె. గాల్‌బ్రేత్ అమెరికాలో ఒక నెలరోజులు వున్నతర్వాత తిరిగి నేడు ఇక్కడికి వచ్చారు.

శ్రీ గాల్‌బ్రేత్ వాషింగ్టన్‌లో ఇండో-అమెరికన్ సంబంధాల వివిధ అంశాలగురించి అధికారులతో చర్చలు జరిపి వచ్చారు.

గాల్‌బ్రేత్ - శాండీస్ చర్చలు

అమెరికా రాయబారి ప్రొఫెసర్ జె. కె. గాల్‌బ్రేత్ నేడు ఇక్కడ బ్రిటిష్ కామన్‌వెల్త్ మంత్రి శ్రీ డంకన్ శాండీస్‌ను కలుసుకొని చర్చలు జరిపారు.

సోవియెట్ యూనియన్‌నుంచి ఇండియా మిగ్ విమానాల కొనుగోలు ప్రతిపాదన గురించి వారు చర్చించినట్టు తెలుస్తున్నది.

కాశ్మీర్‌పై చర్చలో పాల్గొనడానికి మీనన్ న్యూయార్క్ ఆగమనం

న్యూయార్క్, జూన్ 18—

భద్రతా సంఘంలో కాశ్మీర్‌పై చర్చలో పాల్గొనడానికి ఇండియా రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న ఇక్కడకు వచ్చారు.

ఆయన ఇక్కడ వచ్చిన వెంటనే భద్రతా సంఘంలో ఐర్లాండ్ ప్రతినిధి ఫ్రెడెరిక్ హెచ్ బోలాండ్‌ను కలుసుకున్నారు.

కాశ్మీర్ పై చర్చలో బోలాండ్, వెనెజులా ప్రతినిధి కార్లోస్ సోసాలు ప్రముఖ పాత్ర నిర్వహించవలసి వుంటుందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

భద్రతాసంఘంలో గత శుక్రవారం నాడు అమెరికా ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్‌సన్ చేసిన ప్రసంగాన్ని పరిశీలిస్తే కాశ్మీర్ విషయంలో అమెరికా లోగడఅనుసరించి వైఖరికి భిన్నంగా వుండదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

అయితే ఐర్లాండ్, వెనెజులా వంటి చిన్న దేశాలు ఇండియాకు అమోద యోగ్యం కాని తీర్మానంలో ఏకీభవించకపోతే. పాకిస్తాన్ ఎత్తుగడలను వమ్ముచేయడానికి కెనెడీ ప్రభుత్వంలో ఇండియాకు తగినంత మంది మిత్రులు వున్నారని పరిశీలకులుచెబుతున్నారు.

రష్యానుంచి ఇండియా మిగ్ విమానాలనుకొనుగోలు చేస్తుందని వచ్చినవార్తలలో వాస్తవం వుందా అని ఒక విలేకరి శ్రీ మీనన్‌ను ప్రశ్నించగా ఆ విషయమై "నేను వాఖ్యానించను" అని శ్రీ మీనన్ సమాధానమిచ్చారు.

మిగ్ విమానాలను ఇండియాకు సరఫరా చేయవలసిందిగా అమెరికాకునుకూడా అభ్యర్థిస్తారా అని ప్రశ్నించగా "నేను అలనిపోయాను నన్ను ఒంటరిగా వదలండి" అని శ్రీ మీనన్ సమాధానమిచ్చారు.

తన ప్రశ్నకు జవాబు చెప్పవలసిందిగా ఒక విలేకరి పత్రికీచేయగా శ్రీమీనన్ మైకు వద్దకు వెళ్ళి తాను అన్యులకు లొంగలోనిని సమాధాని మిచ్చాడు. ఈ విమానాశ్రయంలో తాను కేవలం ఒక ప్రయాణీకుడను మాత్రమే కానని. సమితి సమావేశాలకు హాజరు కావడానికి వచ్చినప్పుడు తాను అమెరికాకు అతిథిని కూడా అని ఆయన అన్నారు. అందువల్ల తనపట్ల మర్యాదగా ప్రవర్తించవలెనని ఆయన చెప్పారు. ఒక ప్రశ్నకు సమాధాన మివ్వడానికి తనకు ఇష్టం లేకపోతే తనను విడిచి పెట్టవలెనని ఆయన అన్నారు. జరిగిన దానికి విలేకరి క్షమాపణ కోరవలసి వుంటుందని శ్రీ మీనన్ చెప్పగా. ఆ విలేకరి క్షమాపణ చెప్పుకొన్నారు.

తర్వాత శ్రీ మీనన్ చిరునవ్వులో పోటోకు నిలబడ్డారు.

రష్యానుంచి మిగ్ విమానాల కొనుగోలు విషయంలో ఇంకా తుది నిర్ణయం జరగలేదని. తాను న్యూయార్క్‌నుంచి తిరిగి స్వదేశం వెళ్లేవరకు నిర్ణయం జరగదని శ్రీ మీనన్ లండన్ విమానాశ్రయంలో పత్రికాగోష్ఠిలో చెప్పారు.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి విస్తరణపథకాలు

చీఫ్ ఇంజనీరుచే డబ్బు మంజూరు

హైదరాబాద్, జూన్ 18-శ్రీకాకుళం జిల్లా దొబ్బిలి మునిసిపాలిటీలోని మల్లంపేటలో విద్యుచ్ఛక్తి విస్తరణ పథకాల నిమిత్తం, రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు చీఫ్ ఇంజనీరు 17, 800 రూపాయలు మంజూరు చేశారు.

శ్రీకాకుళం జిల్లా పాలకొండలో విద్యుచ్ఛక్తి విస్తరణ పథకాల కొరకు, 24,300 రూపాయలు మంజూరయినది.

తూర్పు గోదావరి జిల్లాలోని కపిలేశ్వరపురం గ్రామంలో విద్యుచ్ఛక్తి విస్తరణ పథకాల నిమిత్తం రాష్ట్ర చీఫ్ ఇంజనీరు మొత్తం 22, 800 రూపాయలు మంజూరు చేశారు.

గుంటూరు జిల్లాలోని చిర్రావూరు గ్రామంలో విద్యుచ్ఛక్తి విస్తరణ పథకాలకై 19,520 రూపాయలు మంజూరు చేయబడింది.

బ్యాంకుల నిర్వహణ పద్ధతి

పునర్వ్యవస్థీకరించాలని మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్, 18 — బ్యాంకు పరిపాలనా పద్ధతిని పునర్వ్యవస్థీకరించాలని బ్యాంకులకు చెందిన అన్ని ఉపకార్యాలయాల నిర్వహణ ఒకే పరిపాలన సంస్థకు చెందినట్టిదిగా వుండుటకుగాను ఈ చర్య అవసరమని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి మొన్న ఇక్కడ ప్రసంగిస్తూ సూచించారు.

ఈ నెల 14వ తేదీన ఇక్కడ జరిగిన హైదరాబాద్, పూనా గ్రూపులకు చెందిన సెంట్రల్ బ్యాంకు ఉద్యోగుల సంఘం తొమ్మిదవ వార్షిక మహాసభకు శ్రీ గురుమూర్తి ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో మాట్లాడుతూ. బ్యాంకు లున్న ప్రాంతంలోనివారికే బ్యాంకి డిపాజిట్లను పెటుబడులుగా వినియోగించాలని మరొక సూచన చేశారు.

ఈ మహాసభకు అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ మాట్లాడుతూ. దేశంలోని బ్యాంకులు జాతీయంచేయాలని కోరారు.

ఆరుగొలనులో పాలసేకరణ కేంద్రం భవనాలు

శ్రీ పి. ప్రభాకరరావుచే శంకుస్థాపన

విజయవాడ, జూన్ 18— ఆరుగొలనులో పాల సేకరణకేంద్రం భవనాలకు పాల సరఫరా పథకం కమిషనర్ శ్రీ పి. ప్రభాకరరావు ఈ నెల 18వ తేదీన శంకుస్థాపన చేశారు.

హనుమాన్ జంక్షన్‌లోని పాలశీతల కేంద్రానికి ఇక్కడినుంచి పాలు సరఫరా అవుతాయి. శ్రీ కొల్లి వరప్రసాదరావు, తనతల్లి కొల్లి మెకతనుబ్బమ్మస్మృతిచిహ్నముగా ఈ భవనాన్ని స్వంత ఖర్చుతో నిర్మింపగలనని వాగ్దానం చేశారు. సుమారు 13 వేల రూపాయల ఖర్చుతో నిర్మించే ఈ కేంద్రంలో పశువులకు చికిత్స, కృత్రిమ పశుసంవర్ధనం మున్నగు సౌకర్యాలుకూడా వుంటాయి.

శ్రీ కొల్లి వరప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో శ్రీ పి. ప్రభాకరరావు మాట్లాడుతూ. ఈ కేంద్రాన్ని పూర్తిగా ఉపయోగించుకొన వలసిందిగా రైతులకు ఉద్బోధించారు, నిజయవాడ పాల సరఫరా పథకం స్పెషల్‌ఆఫీసర్ శ్రీ డి. సంజీవ రెడ్డి ఈ పథకం ఉపయోగాలను గురించి ప్రజలకు వివరించారు.

ఈ పాల సేకరణకేంద్రం స్థాపనకు పంచాయతీరోడ్డు అధ్యక్షుడు శ్రీ ముల్పూరి రామయ్య ఎక్కువ కృషి చేశారు.

అస్సాం అసెంబ్లీ

కొండ ప్రాంతాల సభ్యులలో ఎనమండుగురి రాజీనామా

షిల్లాంగ్, జూన్ 18— అస్సాం అసెంబ్లీలో అఖిలపక్ష కొండజాతుల నాయకుల సభకు చెందిన పదకొండుమంది సభ్యులలో ఎనమండుగురు అసెంబ్లీనుంచి రాజీనామా చేస్తూ తమ లేఖలను పంపినట్టు నిన్న ఇక్కడ తెలియవచ్చింది.

జనవాక్కులు

గుంటూరులో పొగాకు "అగ్ మార్కు లేబుల్స్" కొరత

గుంటూరుకు పరోపేరు పొగాకు పట్టణం. భారత ప్రభుత్వానికి పొగాకుద్వారా కొన్ని కోట్ల రూపాయలు విదేశ మారక ద్రవ్యం లభిస్తూ వున్నది. అట్టి పొగాకు కేంద్రమయిన గుంటూరులో కేంద్ర ప్రభుత్వం అజమాయిషి క్రింద "సినియర్ మార్కెటింగు ఆఫీసరు"ను నియమించి, ఎగుమతిచేయు పొగాకు (బేళ్ళ)ను, అగ్‌మార్కు జరిపిన విమ్మటగాని ఎగుమతి చేయబడలేదు.

అగ్‌మార్కు జరుగుచున్నందువల్ల, మన సరుకు నాణ్యత అభివృద్ధి చెంది, ఇతర దేశాలలో భారతీయ ఉత్పత్తి సరుకులకు మంచివిలువ ఉండగలదనుట నిస్సందేహం.

అగ్ మార్కు ఆఫీసర్లు, పొగాకుబేళ్ళను, అగ్ మార్కు చేసినప్పుడు, ఆ బేళ్ళకు గుర్తుగా "అగ్ మార్కు లేబులు"ను ఉంచి ప్రభుత్వం వారి ముద్రతో సీలు వేయుట ఆచారమై యున్నది. దీనికి వ్యాపారస్తులు కొంత రుసుముకూడా చెల్లించు తుంటారు.

ఈ సంవత్సరం (1962 సం॥) మొదటి నుంచి, అగ్ మార్కు అయిన బేళ్ళకు "లేబుల్సు" కొరతగా ఉన్నందు వలన, వ్యాపారస్తులు బాల ఇబ్బందులకు లోనగుచున్నారు. తప్పనిసరి అయినప్పుడుమాత్రం, పుంతనికు ఇవ్వవలసిన "లేబుల్స్"నకు, బదులుగా "రామములగ పండ్లు" "బంగాళాదుంపలు", "కోడిగ్రుడ్లు" మొదలగువాటికి ఇచ్చే "లేబుల్సు" మీద, "పొగాకు" అని ముద్రవేసి, అగ్ మార్కు అధికారుల ఇస్తూ వున్నారు.

ఈ విధంగా చేసినందువల్ల వ్యాపారస్తులకు కొంతవరకు ఇబ్బంది తగ్గనచ్చునేమోగాని, ఇతర దేశములకు ఎగుమతి అయ్యే ఈ బేళ్ళు, అసమంజసమయిన "లేబుల్సు" వేసి, ఎగుమతి చేసినందువల్ల ఇతరదేశాలలో మన దేశంపేరు ప్రఖ్యాతులు, గౌరవ మర్యాదలకు భంగం కలుగ గలదు. కాసదయతో ప్రభుత్వంవారు, దేశ గౌరవాన్ని దృష్టిలో ఉంచుకొని, ఇకముందు పొగాకు లేబుల్సు కొరతను తీర్చుతూ, "పొగాకునకు" "పొగాకు అగ్ మార్కు లేబుల్సు" మాత్రం ఇచ్చి దేశ గౌరవాన్ని కాపాడ వలసినదిగా కోరుచున్నాను.

ఒక పొగాకు వ్యాపారి.

పునర్నిర్మించిన కొండపల్లి స్టేషనుకు ప్రారంభోత్సవం

సికింద్రాబాద్ జూన్, 18— జంట రైలు మార్గం ఏర్పాటు చేసిన కారణంగా ఎక్కువ అమ్మే రాకపోకల రద్దీని తగ్గించడానికి అనువుగా కొండపల్లి రైల్వే స్టేషన్‌ను పునర్నిర్మించారు.

గత 12వ తేదీన సెంట్రల్ రైల్వే, సికిందరాబాద్ డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ రవీ హైదరీ కొత్త కాబిన్-స్టేషన్‌లకు ప్రారంభోత్సవం జరిపారు.

గత 13వ తేదీన రాయనపాడు కొండపల్లి మధ్య జంట రైలు మార్గం ప్రారంభోత్సవం జరగలేదని. ఆ మార్గ నిర్మాణం పూర్తికావస్తున్నదని. బహుశా ఈ సంవత్సరం వర్షాకాలంలో ప్రారంభోత్సవం జరగవచ్చునని సికిందరాబాద్ డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ హైదరీ తెలియ జేస్తున్నారు.

కరెంట్ షాకుకు లైన్‌మన్ దుర్మరణం

గుడివాడ సమీపంలో సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

దోకిపర్రు, జూన్ 17 — కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా దోకిపర్రు గ్రామం సమీపంలోని నిమ్మలూరు గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేయబడిన విద్యుచ్ఛక్తి శాఖలో లైన్‌మన్‌గా పనిచేస్తున్న జక్రయ్య అనే యువకుడు కరంటుషాకు తగిలిదుర్మరణం చెందాడు.

నిమ్మలూరులో విద్యుత్ ప్రసారానికి విఘాతం కలిగినందున లైను సరిచేయుటకు స్తంభం ఎక్కి ప్రయత్నిస్తుండగా యీ సంఘటన జరిగిందట.

దోకిపర్రు, గుడ్లవల్లేరు, నిమ్మలూరు గ్రామాలు గ్రామాలవారు చందాలు వసూలు చేసి, తనిపోయిన జక్రయ్య కుటుంబానికి అందజేశారు.

గుడివాడలో హైకోఫాట్రిక్ ఎంపోరియం ప్రారంభం

గుడివాడ, జూన్ 16—తనెం 13వ తేదీన హైదరాబాద్ హాండ్‌లూమ్ వీవర్స్ సెంట్రల్ కో - ఆపరేటివ్ సొసైటీ వారి హైకో-ఫాబ్రిక్స్ ఎంపోరియంకు స్థానికమునిసిపల్ కమిషనర్ శ్రీ ఎన్. రామమూర్తి ప్రారంభోత్సవంచేస్తూ. ఆంధ్ర, తెలంగాణ అనే ప్రాంతీయ తత్వాలను వదలి, హైదరాబాద్ సంస్థ నేతకులను కూడా ఖరీదు చేసి, ప్రోత్సహించి ఇరుప్రాంతీయ ప్రజలసమైక్యతను అభివృద్ధిపరచాలని

వనితామణి

ఆంధ్రజ్యోతి

ప్రతి మంగళవారం ప్రచురణ

ఆంధ్ర మహిళా సభ రజతోత్సవాలు

శ్రీమతి రమాదేవి

మే 27, 28, 29 తేదీలలో మద్రాసులోని ఆంధ్రమహిళాసభ ఆవరణలో రజతోత్సవాలు జరిగిన సంగతి అందరికీ తెలిసిన విషయమే. ఈ ఇరవై అయిదేళ్ళలో శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్‌గారి ఆధ్వర్యాన ఆంధ్రమహిళాసభలో జరిగిన కృషిచూస్తే అందరికీ సంతోషం, ఆశ్చర్యం కలిగిస్తుంది. వ్యక్తికి కావలసిన అన్ని అంశాలలోను, అన్నిరంగాలలోను కృషి జరిగింది. కళాత్మకంగాను, విద్యా విషయంగాను, నృత్యాగానాదులలోను, చేతిపనుల శిక్షణలోను ఒక వైపు కృషి జరుగుతుంటే, మరొకవైపు వికలాంగులకు రక్షణ, శిక్షణ వైద్యం — ఇలాంటి వాటిలో కృషి జరుగుతున్నది.

ఈ కృషిని తిలకించడానికి గాను, ఆ కృషిలో భాగస్వాములయిన వారు దేశనలుమూలలనుంచి దుర్గాబాయమ్మగారి ఆహ్వానం అందుకుని చాలమంది సభలకు వచ్చారు. అందులో ఆంధ్రులే కాదు దాక్షిణాత్యులు కూడా కాదు. అన్ని మతాల వారు, అన్ని వర్గాలవారు ఏ భేదమూ లేకుండా వచ్చి ఆనందించారు.

ఛాలా ఏళ్ళుగా సంఘసేవలో తలనెరిసి, పిగ్గుపడ్డయిన స్త్రీలకు సన్మానం జరగడమే తక్కువ; వాళ్ళకేమో మహిళా సభలో సేవ చేస్తున్న పనిమనిషి, వంటమనిషి దగ్గర నుంచి డాక్టర్లు, ప్రముఖ వ్యక్తులవరకు కూడా అందరికీ సన్మాన సత్కారాలు జరిగాయి. చేతికర్ర ఆసరాతో అతిప్రయాసతోవచ్చి సభలో కూర్చున్న వృద్ధమాతను కన్నతూతు శ్రేష్ఠ దుర్గాబాయమ్మగారు సన్మానం చేయడాన్ని చూసిన ప్రతివారి కళ్ళు ఆనందభాష్పాయంతో ఆశ్చర్యంలేదు. వృద్ధమాత ప్రోత్సాహంతో చిన్న మొలకగా మొదలయిన సభ ఈ నాడు ఊడలుదిగి ఉపశాఖలుగా విస్తరిల్లి బ్రహ్మాండ వృక్షంగా నిలిచిందంటే అది సామాన్యమైన విషయం కాదు.

తరువాత 28, 29 తేదీలలో జరిగిన సాహిత్య గోష్ఠులలో పాల్గొన్న రచయిత్రులకు కూడా ఉచితరీతిన సన్మానాలు జరిగాయి కొన్ని సన్మానాలు మొదటినాడు మన రాష్ట్రపతి ద్వారా జరిగితే, మరి కొన్ని మూడవనాడు మన ముఖ్యమంత్రి ద్వారా జరిగాయి.

మామూలు రకం చీరకట్టుకొని, ఎక్కడ ఎవరికి ఏం తప్తవయిందో, ఎవరు ఎక్కడి మొహమాట పడుతూ నుంచుండి పోయారో అని వళ్ళంతా కన్నుచేసుకుని అందర్నీ అప్యాయతతో ఆదరించిన దుర్గాబాయమ్మగారి వ్యక్తిత్వాన్ని మాటలలో తెలియజేద్దామంటే, తగిన మాటలే దొరకవే మోనినివిస్తుంది. మహిళాసభలో చదివిన ఎప్పటెప్పటి విద్యార్థినులు, వారి వారికిల్లులు కూడా వాలంటీర్లుగా పనిచేసి ఎక్కడా ఏ కొరతా రాకుండా చూశారంటే అది సభ యెడల వారికిగల ప్రేమానురాగాలను తెలియజేయడమే. అలాంటి అభిమానం అడిగి పుచ్చుకుంటే లభించేదికాదు, హృదయంలోనుంచి ఉబికి రావలసిందే కాని.

ముఖ్యమంత్రి గారన్నట్టు, దీనికంతటికీ ఎంగిలో శ్రమించినప్పటికీ, అన్నింటికంటె దుర్గాబాయమ్మగారిలోని నాయకత్వబలం, దొరవ ముఖ్యమైనదనిపిస్తుంది. మంచిదని అనుకున్నప్పుడు నలుగు రేమనుకుంటారో అని సంకోచించకుండా వారు తమ చేయూత నిస్తారో లేదో అని జాప్యం చేయరు వా.

ఆంధ్ర మహిళాసభ సంస్థాపకురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్

ముందు పని ప్రారంభించి, ఆనక నలుగుర్నీ కూడ దీనుకోరావడమనేది ఆ విధమే వెన్నెతో పెట్టిన విద్య అనిపిస్తుంది.

మద్రాసులో ఏ విధంగా ఆంధ్రమహిళ సభ విస్తరిల్లిందో అదే విధంగా మన రాజధానినగరంలోకూడా దానిని విస్తరింప జేయాలనే ఉద్దేశంలో, ఇప్పటికే ఒక శాఖను ప్రారంభించారు. ముందు ముందు పాతిక ముప్పయి లక్షల వ్యయంతో సర్కిల్ హోమ్, తదితరమైన శాఖలను కూడా నెలకొల్పబోతున్నారు. ఇదేవిధంగా అన్నిరాష్ట్రాలలోను ఇలాంటివి ఎర్పడితే దేశం తీవ్రతరంగా పురోగమిస్తూందనడంలో సందేహమేముంది?

ముఖ్యంగా ఈ రజతోత్సవాలవల్ల అక్కడికి వెళ్ళిన సభ్యులకు చక్కటి అవకాశం ఒకటి లభించింది. వందటాకులు, చిగురుటాకులు ఒకే పంటట్లో తమ అనుభవాలను, అభిప్రాయాలను కలబోసు కోవడానికి వీలయింది. ఇలాంటి అవకాశం దురొరకడం దుర్లభం. అసలు ఈ ఉత్సవాల రూపేణా అలా అందర్ని కలుపుదామన్న ఉద్దేశ్యంతోనే దుర్గాబాయమ్మగారు స్వయంగా విన్నర్నీ. పెద్దర్నీ. పలువుర్ని పలుచోట్లనుంచి ఆహ్వానించారట.

దుర్గాబాయమ్మ గారిని గురించి ఏది చెప్పినా, ఎంత అతిశయోక్తి లనిపించేటట్టుగా చెప్పినా నిజానికి సత్యంలో అతి స్వల్ప భాగాన్ని మాత్రమే చెప్పుకున్నట్టే అవుతుంది.

ప్రార్థన

ఆరోగ్య రక్షణ

మొటిమలకు చికిత్స

(గతవారం తరువాయి)

డాక్టర్ వి. సి. కామరాజు

చికిత్సలో ముఖ్యంగా చూడవలసిన విషయాలు ముఖం మచ్చలు పడకుండా చూసుకోవాలి. అనగా వీటికి చీము పట్టకుండా కాపాడుకోవాలి. చీము పడితే పుండు పడం తప్పదు, మచ్చ పడక తప్పదు, గంటుపడక తప్పదు. పుట్టిన పొక్కులను సాధ్యమైనంత త్వరలో పోగొట్టు కోవాలి. మనసుకు హాని కలగకుండా కాపాడు కోవాలి. చెప్పినట్టు విని సలహాలను లోగి ఆచరిస్తే తప్పకుండా కుదురుతాయి.

(1) మొదటివి అస్తమానం పొక్కులను గోకడం, గిల్లడం, గొలకడం పిండడం మానాలి. నోట్లో ఏదైనా వుంటే నాలుకకు, శరీరం మీద ఏదైనా వుంటే అస్తమానం గిల్లడం చేతికి అలవాటు. ఆవేళ్లప్పుడూ వాటి మీదే వుంటాయి. ఒక్కొక్కసారి మనకు తెలియకుండానే! ఇది తప్పడం అని చెయ్యాలి. ఇలా చెయ్యడంలో ఏమీ కష్టంలేదు ప్రయత్నం చేస్తే

(2) శరీరాన్ని ముఖ్యంగా ముఖాన్ని వీలైనన్ని స్నానాలు చేస్తూ పరిశుభ్రంగా వుంచుకోవాలి ఈ మొటిమలున్నవారు వారాని కొకసారి గాక ప్రతిరోజు శిరఃస్నానంచేసి పాత జిడ్డును వదుల్చుకోవలసిందే! ముఖం ప్రతిరోజూ నాలుగు సార్లు కడుక్కోవాలి. మే మంచి కింపెనీ సబ్బు నైనా వుపయోగించుకోవచ్చు. ముందు వేడినీళ్లుపయోగించి నుదుటను కొద్ది నిముషాల సేపు ముఖాన్ని వుండనివ్వాలి, తరువాత దాన్ని మొదట వేడి నీళ్ళతోను తరువాత చన్నీళ్లతోను కడిగెయ్యాలి. తరువాత పరిశుభ్రం చేసుకున్న చేతులతో గోళ్లు బాగా తీసి వేసుకున్న వేళ్లతో బొటనవ్రేలు, చూపుడు వ్రేలు వుపయోగించి ఆ పొక్కును మందంగా కాకుండా దృఢంగా కాకుండా కొంచెం మర్దన చెయ్యాలి. చీము పట్టకముందు నొప్పి లేకుండా వుంటుంది పిండితే వచ్చేది క్రొవ్వు పదార్థమే! వేలు వేలుమధ్య మొటిమను ఇరికించి మెల్లిగా నొప్పి చెయ్యకుండా క్రొవ్వును బయటికి వచ్చేటట్టు పిండాలి తరువాత మొదట గోరువెచ్చని నీళ్ళతో ముఖం కడిగి వేయాలి. ఒకవేళ మొటిమలోనుంచి క్రొవ్వు రాకపోతే దాన్ని మూర్ఖంగా పిండకూడదు. వేడి నీళ్ళలో తువ్వాలు ముంచి ఆ మొటిమకు కాపడం పెట్టి తరువాత పిండి చూడాలి. ఈ ప్రక్రియవల్ల బిరడా పడిపోయిన మురికి ఆ రంధ్రం నుంచి విడిపోవచ్చు. పిండగానే క్రొవ్వంతా రావచ్చు తరువాత కొంచెం బోరిక్ పౌడరు నీళ్ళలో కలిపి. ఎంత పౌడరు కలిపినా కొంత కరిగి కొంత నీళ్ళలో మిగిలిపోతుంది. అంతవరకు ఒక నీసాతో అలా కలిపి వుంచుకుని కొంచెం చూడో, మెత్తని గుడ్డో ఆ బోరిక్ నీళ్ళలో ముంచి ముందు పిండిన మొటిమ మీదను తరువాత ముఖమంతా రాసుకోవాలి.

మొటిమలు పిండిన రోజులలో కూడా రాత్రి పడుకో పోయేటప్పుడు ప్రతిరోజూ ఈ బోరిక్ పౌడరు కలిపిన నీళ్ళను ముఖానికి రాసుకోవాలి. బోరిక్ పౌడరు ప్రతి మందుల షాపులో చౌకగా దొరుకుతుంది. ఒక బొన్సు రెండు అణాలకెక్కువ వుండదు. బోరిక్ పౌడరు దొరకకపోతే బొరాసియమ్ సర్మాంగ్ నేట్ అనే పౌడరుకొని ఒక ఔన్సు నీళ్ళలో వేస్తే గులాబీరంగుగా అవుతుంది. అతి స్వల్పం చాలు. లేత గులాబిరంగు చాలు. నీళ్ళతో రోజూ రాత్రి ముఖం తుడుచుకోవచ్చు.

గమనిక :- ఈ ప్రక్రియ నొప్పి లేని మొటిమల ప్రథమ అవస్థలోనే పనికి వస్తుందిగాని, నొప్పి పుట్టిన తరువాత ఎరుపెక్కిన తరువాత ఈ పిండడం చెయ్యనే రాదు నొప్పిపుట్టడం, ఎరుపెక్కడం అంటే ఆ మొటిమలో క్రిములు ప్రవేశించి చీము పట్టినదని అర్థం. ఎరుపెక్కి నలుపుగా చీముపట్టిన మొటిమను జాగ్రత్తగారికి చూపి, వారిచేత చీము తీయించుకోవలసినదేగాని మీరు ముట్టరాదు. ఎందువల్లనంటే ముఖం మీద చీముపట్టిన మొటిమను మీరు ముట్టికి వేళ్ళతో పిండితే అందులో క్రొత్త క్రిములు ప్రవేశించి ముఖమంతా ఎరుపెక్కి వాచిపోయి ప్రాణానికే ప్రమాదం రావచ్చు. ముఖాన్నుంచి చీముక్రిములు తిన్నగా మెదడులోకే ప్రవేశించడానికి మార్గాలు వున్నాయి. అందుచేత ముఖంమీద ఏ జాతి కురుపువచ్చినా పలుకురుపైనా సరే, వేసని కురుపులైన సరే, మొటిమలు చీము పట్టినవైనా సరే - స్వంత వైద్యం పనికి రాదని జ్ఞాపక ముంచుకోండి!

వైద్యులు ఈ మొటిమలలోని చీమును సూక్ష్మంగా మీకు నొప్పిలేకుండా తియ్యగలరు. లోపికి మందులిచ్చి ఇతర మొటిమలు చీము పట్టకుండా కాపాడగలరు. చీము పట్టిన మొటిమలవారు మొదట చెప్పిన జాగ్రత్తలన్నీ తీసుకోవాలి. ప్రతిరోజూ, లేకపోతే ఒకదాని తరువాత ఇంకొకటి గోకడంవల్ల క్రిములుచేరి చీముపట్టడం ప్రారంభిస్తాయి.

ఎక్కువగా చీముపట్టే మొటిమ లున్నవారు తగు డాక్టరుకుచూపి వైద్యం చేయించుకోవడం మంచిది. ఈ రోజులలో చీము రేసులకు చాలా మంచి మందులు కనిపెట్టబడ్డాయి వైద్య సహాయం చాలా దూరంలో వున్నవారు, దొరకనివారు ముఖమంతా మొటిమలు చీముపట్టి బాధపడేవారు, ముఖ మొక్కరబడి సలుపు. పోటుతో బాధపడుతూ ఏమి చెయ్యాలో తెలియని వారు ఈ క్రింది వైద్యం చేసుకోవచ్చు. దానివల్ల మొటిమలలోని చీముంతా మూడు రోజులలో ఆరిపోతుంది. మొటిమలను మాత్రం పిండకూడదు. ఈమందులవల్ల చీముపట్టని మొటిమలు కూడా అన్ని ఒక్కసారి అద్భుతంగా తగ్గిపోతాయి. మీ డాక్టరుగారిలో సంప్రదించి ఈ వైద్యం జరుపుకోడం మంచిది.

ఆక్రోమెసిన్‌గాని, లెదర్ మెసిన్‌గాని

[మిగతా 5 వ పేజీలో]

మొక్కల పెంపకానికి చేయవలసిన పనులు

శ్రీమతి భాగానగర లక్ష్మి

పండ్ల చెట్లను నాటడానికి మూడడుగులు లోతు, మూడడుగుల వెడల్పు, మూడడుగులు విస్తర్లం గల గోతులను త్రవ్వాలి. బాగా దొడు, రాతి భూముల యితే నాలుగడుగులు మొదలు ఆరడుగుల వైశాల్యం లోతు ఉండాలి త్రవ్వేటప్పుడు వచ్చే మన్నులోకూడా భేదం ఉంటుంది. పైన మీద ఉన్న మన్ను, ఎండి, వానకి ఎండి, తడిసి బాగా సారవంతంగా ఉంటుంది. అడుగు పొరలలో ఉన్న మన్ను సూర్యరశ్మి తగలక పోవడం వల్ల అంత సారవంతమైనదిగా ఉండదు. అంతేకాకుండా గాలివల్ల గిరిపడ్డ అనేక విత్తుల పలన మీది మన్నులో వచ్చిక పెరిగి మన్ను గాలిపారి త్రవ్వడానికి సులభంగా, పొడి పొడిగా ఉంటుంది. అందుచేత త్రవ్వినప్పుడు ఒకటి రెండు అడుగుల లోతువరకు వచ్చిన మీద మీద మన్నంతా ఒక కుప్పగా వేసి, అడుగున గోతుగా త్రవ్వినప్పుడు వచ్చిన మన్ను వెళ్ళలు వేరేకుప్ప వేసుకోవాలి. మీదమన్ను ఎరువులో వేసుకొని వాడుకోవచ్చు. తవ్వగా వచ్చిన లోపలి మన్నును నీరు కలిపే కాలువలగట్ల, పాదులగట్టు మొదలయినవి కట్టడానికి, ఎత్తుపల్లాలలో ఎదును చేసుకోవడానికి పనికి వస్తుంది.

ఇలా తవ్విన గోతులను కనీసం పదిహేను రోజులయినా అలాగే ఉంచాలి. దానివల్ల లోపలికి ఎండా, గాలి తగిలి భూమిలోపలకు జొచ్చినివసించే క్రిమికీటకాలను చాలావరకు నశింపజేస్తాయి. తరువాత ఎరువులతో గోతులను నింపి మొక్కలను నాటాలి.

ఎరువుల పాళ్ళు

బాగా చిలికిన ఎరువులనే వాడాలి. బాగా ముక్కని, చిలికిపోని ఎరువులు మొక్కలకు చాలా కీడు కలిగిస్తాయి. బాగా ముక్కని కొత్త పెంటకుప్పలలో క్రిమికీటకాదులు చాలా ఉంటాయి. పాత పెంటలో అవి చచ్చిపోతాయి. లేదాఅక్కడనివసించకుండాపోతాయి కొత్త ఎరువు లేక పెంట కుప్పలో అనేకమయిన గానెస్, దూప్రవాయువులు వుంటాయి. ఆ వాయువులు వేడి నల్ల చెట్ల వేళ్ళు చూడినట్టయి చెట్లు ఎండిపోతాయి. అందుచేత బాగా ముక్కిన పాత ఎరువు రెండుపాళ్ళు. మంచి ఎఱ్ఱమన్ను ఒక పాలు ఏటి ఇసుక మన్ను ఒక పాలు గోతులు త్రవ్వినప్పుడు వచ్చిన మీది మీది మన్ను ఒక పాలు లేదా రెండు పాళ్ళయినా పరవాలేదు. ఈ విధంగా మిశ్రమం చేసుకోవాలి. ఒక పాలు చివికిపోయిన ఆకులు, అంటే చెట్లనుంచి రాలిన ఆకులు, లేదా మన ఇళ్ళలో పారవేసే కూరగాయల తొక్కులన్నీ చివికిపెట్టి చేయవచ్చును.

ఇంకా పదినుంచి ఇరవై పౌనుల వరకు ఎముకల పొడి, దొరికినంత కిరకాలిన బూడిద (రైలు బొగ్గు బూడిద ఎవికిరాదు) కట్టె బొగ్గులబూడిద బొగ్గులచూర, అంటే బొగ్గుదుకాణాలలో అడుగున వచ్చే దుమ్ము లాంటి బొగ్గుపొడి. సన్నని నులిబొగ్గులు ఒకటి రెండుబస్తాలు—ఇవన్ని ఒకచోట కలయబోసి, బాగాకలిపి ఆ గోతులలో నేల మట్టానికి సమంగా నిలపాలి. సాధారణంగా నాలుగు బండ్ల మన్ను పది పన్నెండు గోతులకు సరిపడుతుంది.

ఎరువులు నిలవచేయవలసి వచ్చినప్పుడు ఎరువుల కుప్పపైన మన్నుగాని, ఇసుక, ఎర్రమన్నుగాని, లేకపోతే తాటి, కొబ్బరి ఆకులు, కొమ్మలుకాని బాగా కప్పి ఉంచాలి. లేకపోతే ఆ ఎరువులో ఉండే ఉపయోగకరమైనవి, బలాన్ని ఇచ్చే వాయువులన్నీ ఎండ వేడికి ఆవిరి అయి గాలిలో కలిసిపోతాయి.

భూమిమీద గింజపడితే చాలు, మొక్క మొలిచి మహా వృక్షం అవుతుంది కదా. మూడెడు మొక్కకోసం ఇంత ఆర్భాటం ఎందుకని, ఆ గొడవలన్నీ మనం పడలేమని చాలామంది అనవచ్చు. నిజమే. చెట్లు నాటంతటవే పెరుగుతాయి.

సంస్కృతి చాలని మానవులను సంస్కరించకపోతే మానవజాతికే హాని అని అలాంటి పరిస్థితులకు నివారణోపాయాలను ఎలా ఆచరిస్తున్నారో, అలాగే మానవజాతి ఆరోగ్యానికి రక్షకాలైన ఈ ఫలవృక్షాలను కూడా ఉత్తమ పద్ధతిలో పెంచవలసిన బాధ్యత మనమీద ఉంది. ఇలాంటి పండ్లకు గల రుచి, బలమిచ్చే పదార్థాలు నాసిరకపు పండ్లలో ఉండవు. పండ్లచెట్లను ఒకసారి భూమిలో నాటాక మళ్ళీ కదపడానికి అంత సాధ్యంకాదు. కాబట్టి మొదటే సరియైన పద్ధతిలో నాటాలి, సరిగా నాటని మొక్కల బిడాలు ఇంకింత క్షీణించి తరువాత తరువాత మొక్కలు మరింత నాసిరకంగా తయారవుతాయి. కాబట్టి మన ఆవరణలో ఏదైనా నాసిరకపుచెట్లు ఉంటే వెంటనే అవి తీసేసి, మంచిరకపు చెట్లను పెంచడం ఉత్తమం.

[4 వ కాలం తరువాయి]



ఆదెళ్ల హనుమంతరావు తెనాలి.

నాగార్జునకొండ శిల్పం

ప్రతికృతి : ఆదెళ్ల హనుమంతరావు, తెనాలి

దిండు గలేబుకు డిజైను

—భాను, నందివెలుగు

వంటవార్పు

జున్నుగడ్డితో జున్ను

జున్నుఅంటే చాలామందికి ఇష్టం. అందులో పట్టణాలలో ఉండేవారికి అన్నప్పుడల్లా జున్నుపాలు ఎక్కడదొరుకుతాయి చెప్పండి! అందువల్ల మనకు ఎప్పుడూ అందుదాటులో వుండేది జున్నుగడ్డి. ఇది చెయ్యడం పెద్ద కిష్టంగాదు. చాలా సులువుగా తక్కువ ఖర్చులో తయారుచెయ్యవచ్చును.

కావలసిన పస్తువులు :-

శేరు చిక్కనిపాలు, తులం జున్నుగడ్డి, 20 తులాల పంచదార.

చేసేవిధానం :- జున్నుగడ్డి ప్రతి కిరాణా దుకాణంలోను దొరుకుతుంది. అది పాత్రలో వేసి, అయిదారుసార్లు శుభ్రంగా కడిగి నీళ్ల పోసి, ఒకగంట నానబెట్టాలి. ఒక కిలాయి పాత్రలో శేరు పాలు, పావుశేరునీళ్లపోసి (పాలులేనివారు ముప్పావుశేరుపాలు, అర శేరునీళ్ల పోసినా పరవాలేదు.) పొయ్యిమీద పెట్టి సన్నని సెగమీద, మీగడకట్టకుండా గరిటతో త్రిప్పుతూ, ముప్పావుశేరు వరకూ మరిగినతరువాత ఆ తులం జున్నుగడ్డి వెయ్యాలి. తరువాత పావుగంట కాగనిచ్చి పంచదారపోసి, ఆరు నిమిషాలు ఉంచాలి. కొంచెంగా గరిటతో తీసి ఒకపళ్ళెంమీద వేసి చూస్తే నిమిషంలో బిళ్ల తరుతుంది. అప్పటికి తయారు అయినదన్నమాట. పళ్ళెం శుభ్రంగాతుడిచి దానిలో పోసి రెండు గంటలు ఆరనిచ్చి బిళ్లలుగార్తే గోధుమ హల్వా మాదిరిగావస్తుంది. కావలసినవారు కలర్ కూడా వేసుకోవచ్చును. రుచికి రుచిగా ఉంటుంది. పిల్లలకు ఏమీ జబ్బుచేయదు. వళ్ళు లేనివారుకూడా తేలికగా దానిని భుజించవచ్చును జున్నుగడ్డి బాగా కడిగి ఒకగంట మాత్రంనాననివ్వడం మర్చిపోకూడదు. బాగా నానితే పాలలో చక్కగా కలిసిపోతుంది. వంటదార చక్కువతక్కువలు వారివారి అభిరుచినిబట్టి వళ్ళెంలో వేయకపూర్వం చూచి వేసుకోవచ్చును. తప్పకుండా చేసిచూడండి.



దిండు గలేబుకు డిజైను

కొన్ని చిట్కాలు:

ప్రొద్దు తిరుగుడు చెట్టు

దీనిని సంస్కృతంలో ఆదిత్యభక్తి అని, తెలుగుసూర్యకాంతి చెట్టు అని ప్రొద్దు తిరుగుడుచెట్టు అని వ్యవహరిస్తారు. దీని జీవితం ఆరు మాసాలు. దీని పువ్వులు సూర్యోదయమయ్యేటప్పటికి వికసించి సూర్యునివైపు తిరుగుతాయి. ఆకులు వంగి వుంటాయి. ఇది భారత దేశమందు ఉష్ణప్రదేశాలలో ఎక్కువగా వున్నది. ఇది వైద్యానికి పనికి వచ్చే చెట్టు.

రోజు విడచి రోజు వచ్చు జ్వరాలలో సూర్యముఖి ఆకును నూరి కుడిచేతి మణికట్టునకు కిట్టుకట్టితే, జ్వరము నిలచి పోతుంది.

దీని గింజలు చూర్ణంచేసి నూరి, గురిగింజ ప్రమాణం మాత్రలుచేసి రెండు మాత్రలు రాత్రిపూట మ్రింగించి మరునాడుదయం, ఆముదం త్రాగిస్తే నులి క్రిములు పడిపోతాయి.

దీని ఆకు రసాన్ని, చెవిలోపోస్తే చెవిపోటు, వాపు తగ్గుతాయి.

గాయం మీద పిండి, ఆకువేసి కట్టితే మానుతుంది.

ప్రసవవేదన సమయంలో ఆరి చేతులకు ఆరి కాళ్లకు పూస్తే సుఖప్రసవం జరుగుతుంది.

దీని గింజలు చూర్ణంజేసి సేవించితే, అతిసారం తగ్గుతుంది.

దీని ఆకు ఒకభాగం, తిప్పతీగె రెండు భాగాలు, మిరియాలు ఆరు భాగాలు నూరి గురిగింజ ప్రమాణం వాడితే, దగ్గు, జ్వరం దీనిగింజలు, వాము, వెల్లుము, సమభాగాలుగా నూరి మాత్రలు జేసి సేవిస్తే అతిమూత్ర వ్యాధి తగ్గిపోగలదు.

దిప్పి పండ్లయందు, బాధ కలిగినప్పుడు, దీని రసాన్ని చెవిలో పిండితే బాధ తగ్గి క్రిములు పడి పోతాయి.

దీని గింజలు, పుల్లని చెలుకు రసంలో నానవేసి నూరి, శిరస్సునకు లేపనం చేస్తే శిరోజాల హరిస్తుంది.

దీని రసాన్ని ముక్కులో వేస్తే సన హరిస్తుంది. గజ్జికురుపులకు రాస్తే గజ్జి పోతుంది. ఆకునూరి ముద్దజేసి కట్టు కట్టితే తేలు విషం దిగుతుంది.

దీని ఆకులునూరి గోమూత్రంతో కలిపి లేపనంచేస్తే శరీరంలో జనించిన శోభి హరిస్తుంది.

దీని ఆకులు చనుబాలలో నూరి లేపనం జేస్తే అండవృద్ధి తగ్గిపోగలదు.

దీని ఆకు నూరి కట్టుకట్టితే మూలవ్యాధి తగ్గుతుంది.

దీని రసం, అల్లపురసం, బెల్లం కలిపి ఇస్తే ఎటువంటి ఎక్కిళ్ళు అయినా త్వరగా పోతాయి.

దీని ఆకుల రసం, అత్తరసం, అల్లం ఈ మూడు రసాలు కలిపి సేవిస్తే శ్వాస కాసలు హరిస్తాయి.



శాంతి స్థాపనకు గాంధేయవాదుల కృషి

ద్విగుణీకృతం కావాలని అణ్వస్త్రవ్యతిరేక సదస్సులో శ్రీ జయప్రకాశ్ సూచన

న్యూఢిల్లీ, జూన్ 17—

దేశంలో శాంతి స్థాపనకు గాంధేయవాదులు తమ కృషిని ద్విగుణీకృతం చేయాలని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నేడిక్కడ అణ్వస్త్ర వ్యతిరేక మహాసభలో మాట్లాడుతూ విజ్ఞప్తి చేశారు.

ఇండియా ఏకపక్షంగా ఆయుధ విసర్జన చేయాలని, అణ్వస్త్ర పరీక్షలను ఐక్యరాజ్య సమితి నిషేధించి, సమితిని ధిక్కరించిన వారిని బహిష్కరించాలని అణ్వస్త్ర వ్యతిరేక మహాసభ ప్రారంభోత్సవ సమావేశంలో నిన్న ప్రముఖులు చేసిన సూచనలపై నేటి విస్తృత సమావేశంలో చర్చ జరిగింది.

ఇండియా ఏకపక్షంగా ఆయుధ విసర్జన చేయాలన్న మాజీరాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ చేసిన సూచనను, శ్రీయుతులు కె. యం. మున్షీ, హి రే న్ ము ఖ ర్జీ, యు. ఎన్. దేబర్‌లు వ్యతిరేకించగా శ్రీ జయప్రకాశ్ నా రా య ణ, శ్రీ ఎ. ఎస్. ముస్తేలు బలపరిచారు.

అణ్వస్త్రపరీక్షలను నిషేధిస్తూ ఐక్యరాజ్య సమితి ఒకతీర్మానాన్ని చేయాలన్న శ్రీ రాజగోపాలాచారి సూచనను పలువురు బలపరిచారు. అయితే సమితి తీర్మానానికి వ్యతిరేకంగా నడిచే రాజ్యాలను బహిష్కరించడం సాధ్యమవుతుందాఅని శ్రీ మున్షీ, శ్రీ దేబర్ ప్రభృతులు తమ సందేహాన్ని వెలిబుచ్చారు.

శ్రీ రాజగోపాలాచారి మాట్లాడుతూ అగ్రరాజ్యాలన్ని కలిసి సమితి తీర్మానాన్ని వ్యతిరేకించి తద్వారా ప్రపంచ సంస్థను నాశనం చేస్తాయని తాను భావించడం లేదని అన్నారు.

సమితి తీర్మానాన్ని రష్యా ధిక్కరించదని అమెరికా వ్యతిరేకించ వచ్చునని చెబుతూ ఇలా జరిగితే నైతికంగా రష్యా విజయం సాధించిన దవుతుందని ఆయన అన్నారు. ప్రధాని నెహ్రూ కూడా నేటి చర్చ సమయంలో సమావేశానికి హాజరయ్యారు.

అణ్వస్త్ర నిరాయుధీకరణ సమస్యను దీర్ఘకాలిక, స్వల్పకాలిక ప్రాతిపదికపై పరిష్కరించ కోవాలన్న సూచనపై మహాసభ ప్రముఖులందరు ఏకీభవించారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ, అణ్వస్త్ర సంపదగల రాజ్యాలు పాటన పరీక్షలను నిర్వహిస్తున్న ప్రాంతాలకు పొరుగులో కూడిన భారతీయ నౌకను ఒక దానిని పంపించాలని చెప్పారు.

చైనా, పాకిస్తాన్‌లతో ఇండియా కున్న వివాదాలను గురించి శ్రీ జయప్రకాశ్ నారాయణ ప్రస్తావిస్తూ, దేశంలోని గాంధేయులు ఈ సమస్యలను పూర్తిగా ప్రభుత్వానికి వదిలివేశారని, ఈ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం తన కాయకర్తలూ కృషి చేసినదని, అంతర్జాతీయ సమస్యలను శాంతి మార్గాల ద్వారా పరిష్కరించు కొనవలసిన ఆవశ్యకతను మహాసభ ప్రపంచ దృష్టికి తేవాలని అన్నారు.

పాకిస్తాన్, చైనాలతో మన కున్న వివాదాలు శాంతియుతంగా పరిష్కరించుకొనడానికి భారతీయులు - ముఖ్యంగా గాంధేయులు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అయితే, ఈ సమస్యల పరిష్కారానికి ప్రస్తుతం వున్న పరిస్థితి అనుకూలంగా లేదని తాను భావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

ఇండియా సైనిక ప్రయోజనాలకు అణుశక్తిని వినియోగించరాదని ఈ సదస్సు సూచిండం ఆసంగతమని తాను భావించడం లేదని ఆయన చెప్పారు. దేశంలో శాంతి స్థాపనకు గాంధేయవాదులు తమ కృషిని ద్విగుణీకృతం చేయాలని ఆయన ఉద్బోధించారు.

అణుశక్తిని సైనిక ప్రయోజనాలకు ఉపయోగించబోనని ఇండియా ప్రకటించినప్పటికి, చైనా బాంబును తయారుజేసినట్టు వెల్లడించినప్పుడు లేక పాకిస్తాన్‌కు ఇతర దేశాలు అణ్వస్త్రాలను సరఫరా చేస్తున్నప్పుడు ఈ ప్రకటనకు ఇండియా ఎంతవరకు కట్టుబడి వుండగలదో తనకు తెలియదని శ్రీ జయప్రకాశ్ నారాయణ అన్నారు.

ప్రపంచ శాంతిదళాన్ని ఏర్పాటుచేయాలని మహాసభ ప్రకటనలో ఒక సూచనను పొందుపరచాలని ఆయన కోరారు.

అణ్వస్త్ర పరీక్షలను విరమించవలసిందిగా

వర్గీకృత ప్రకటన

ప్రకటన

నా భర్తగారైన శ్రీకాకొల్లు ప్రాన్సిస్ దురలవాట్లకు లోనై వారి విభ్రాంతమైన వేరేరు గ్రామంలోని R. S. No. 487 యం. 1.85 సెం॥ భూమిని అప్పజూపుచున్నట్లు తెలియుచున్నది. మూకు ఎవ్వ మైనరు కుమార్తె కలదు. అట్లు అమ్మినను కాక ఏ విధమైన అన్యాక్రాంతముగా చేసినను చెల్లనేరదని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

వే లే రు. శ్రీకాకొల్లు కమలమ్మ.
16-6-62. (మైనరు గార్డియన్.)

"సౌజన్యమూర్తి, పరిపాలనాదక్షుడు"

శ్రీ సంజీవయ్యకు హైదరాబాద్ మేయర్ ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్, 17—కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యకు నేటి సాయంత్రం ఇక్కడ జూబిలీ హాలులో హైదరాబాద్ కార్పొరేషన్‌వారు పౌర సన్మానం చేశారు

సన్మాన పత్రాన్ని మేయర్ శ్రీరామమూర్తి నాయుడు చదివి సమర్పించారు.

శ్రీ సంజీవయ్య గుణగణాలను ప్రశంసిస్తూ సన్మాన పత్రంలో ఇలా పేర్కొనబడింది:

"మీరు వయస్సులో చిన్నవారైనా, మీ పరిపాలనా సామర్థ్యం, గుణగణాలు అందరిని ఆకర్షించినవి.

"మీ నిరాడంబరత్వం, గాంభీర్యం ప్రజానీకం హృదయాలపై ముద్రను వేసినవి.

"అనాదిగా అణగద్రొక్కబడి, విస్మరించబడిన హరిజన వర్గానికి చెందిన మీరు కాంగ్రెస్ అధ్యక్షపదవిని అలంకరించడం ముదావహం.

"మీరు ఒక పేదహరిజన కుటుంబంలో జన్మించడం యాదృచ్ఛికమైనా, మీమహోన్నత గుణగణాలే మిమ్ములను ఈ పదవిని అధిష్ఠింపజేసినవి.

తనకు జరిగిన సన్మానానికి శ్రీసంజీవయ్య సమాధానం చెబుతూ హైదరాబాద్ చారిత్రక నగరమని, దేశంలో ప్రధానమైన స్థానాన్ని ఆక్రమిస్తున్నదని అన్నారు. హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలను విలీనం చేయడం వల్ల వీటి ప్రాధాన్యం మరింత పెరిగిందని ఆయన చెప్పారు. ఈ నగరాభివృద్ధికి తాను చేయగలిగింది ఏమైనా వుంటే, తప్పక చేస్తానని ఆయన హామీఇచ్చారు

ఈ సభకుముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీ బూర్గుల రామకృష్ణారావు, మంత్రులు శ్రీయుతులు పళ్ళంరాజు, ఏ. బలరామిరెడ్డి ప్రభృతులు వచ్చారు.

అణ్వస్త్ర దేశాలపై తీవ్ర చర్యలు

శ్రీ దేబర్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 18. నిరాయుధీకరణ సాధనవిషయంలోసామరస్యమార్గమొక్కటే సవలీకృతం అవుతుంది. శ్రీ యు. ఎన్. దేబర్ నిన్న అణ్వస్త్ర వ్యతిరేక సదస్సులో మాట్లాడుతూ ఉద్ఘాటించారు.

అణ్వస్త్ర దేశాలపై తీవ్రమైన చర్యలు తీసుకొనడం వల్ల ఫలితం వుండదని ఆయన హెచ్చరించారు.

ఆయుధాలను సమకూర్చు కొంటున్న కారణంగా ఒకదేశాన్ని చులకన చేయడమన్న అభిప్రాయం ఉద్దేశ వైశిష్ట్యాన్ని పొగొట్టుతుందని ఆయన పేర్కొన్నారు

ఏకపక్ష నిరాయుధీకరణ గురించి ఆయన ప్రస్తావిస్తు, ఈ అభిప్రాయం ప్రజలలో నుంచి రావాలని, ఏ ప్రభుత్వం దీనికి బాధ్యత వహించలేదని శ్రీ దేబర్ ఉద్ఘాటించారు.

గాంధేయ భావనలో వ్యక్తులకు, సమాజానికి వేరువేరు నైతిక విలువలులేవని ఆచార్య కృపలాని ఉద్ఘాటించారు.

అంతర్జాతీయ సంబంధాలలో అహింసా సూత్రాన్ని ఆమోదించడం జరిగితే, తప్పు చేసిన దేశాలను శిక్షించడానికి చర్యలను రూపొందించడం కష్టం కాదని ఆయన పేర్కొన్నారు.

మారణ సాధనాలను అధీనంలో వుంచుకొన్న ప్రపంచ నాయకులు వాటిని విసర్జిస్తే సుస్థిరశాంతి నెలకొంటుందని గాంధీజీ ఉద్ఘాటించారని ఆ య న అన్నారు.

ఈ విషయంలో రష్యా ఇతరులకంటె ఎక్కువ ప్రజాభిప్రాయానికి ఎక్కువగా తలవొగ్గవచ్చునని ఆయన అన్నారు.

ఫ్రెంచి ప్రతినిధి ఉద్ఘాటన

అణ్వస్త్ర పరీక్షలను ఐక్యరాజ్యసమితి నిషేధించాలన్న శ్రీ రాజగోపాలాచారి ప్రతిపాదనను ఫ్రాన్సుకు చెందిన శ్రీ ఆబ్రె పియరీ సమర్థించారు.

ఈ విషయంలో ఇండియా ముందడుగు వేయాలని, ఇది మహాత్మాగాంధి ఏర్పరచిన సాంప్రదాయాలకు అణుగుణ్యమేనని ఆయన అన్నారు.

బ్రిటన్‌కు చెందిన శ్రీ ఎమ్. జి. గోన్స్ మాట్లాడుతూ, ప్రపంచంలోని శాంతికాముకులందరూ సమైక్యమై అణ్వస్త్రాలపట్ల తమ వ్యతిరేకతను ప్రకటించాలని అన్నారు.

అణ్వస్త్రాలను విసర్జించాలని వాటిని కలిగివున్న దేశాలకు విజ్ఞప్తి చేయడానికి ప్రాధ్య దేశాలనుంచి ఒకప్రతినిధి వర్గాన్ని పంపాలన్న ప్రతిపాదను ఆయన సమర్థించారు

సమితిని అణ్వస్త్ర పరీక్షలను నిషేధించాలని కోరాలన్న సూచనను శ్రీ వి. శివరావు సమర్థించారు

అగ్నిదేశాల సైనాలలోను అహింసాదళాలను ఏర్పాటు చే యా లని కాకాసాహెబ్ కలేల్కర్ ప్రతిపాదించారు.

మధ్య ప్రాచ్యం, ఆగ్నేయాసియాలను అణ్వస్త్ర రహిత మండలాలుగా ప్రకటించాలని శ్రీ దివాన్ చమన్‌లాల్ విజ్ఞప్తిచేశారు.

అణ్వస్త్రాలను వ్యతిరేకించడం సూచకంగా ప్రపంచ ప్రజలందరూ నిరాహారదీక్ష జరపాలని శ్రీ కె సంతానం సూచించారు.

ప్రాచ్యదేశాలలో అణ్వస్త్రరహిత మండలాలు

అణ్వస్త్ర యుద్ధంవల్ల కలిగే హానిగురించి ఎక్కువగా చెప్పనవసరంలేదని. నిరాయుధీకరణ చెబనే జరగాలని సోవియట్ ప్రతినిధి శ్రీ టామ్ పేర్కొన్నారు.

చిన్న సంఘటన కూడ అణ్వస్త్రయుద్ధంగా మారేంత ఆసన్నతగా ప్రపంచ పరిస్థితి ఇప్పుడున్నదని ఆయన అన్నారు.

ప్రాచ్యదేశాలలో అణ్వస్త్ర రహిత మండలాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను ఆయన బలపరిచారు.

చెబనాన్‌కు చెందిన కమల్ జంబ్లాట్ మాట్లాడుతూ, మహాత్మాగాంధి జీవించిన భూమిలో జరుగుతున్న ఈ సదస్సు నిర్మాణాత్మక చర్యకు దారి తీయగలదన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

ప్రపంచంలోని అగ్ర నాయకులందరూ సమావేశమైన మానవకోటి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బ్రిటన్‌కు చెందిన మైఖేల్ గ్రాహం జాన్ సూచించారు

అధ్యక్షసభవిలోనే ఫలితం వుండేటందుకు ఎట్టి చర్య తీసుకొన్న పరిమిత లక్ష్యాన్ని వుద్దేశించి తీసుకోవాలని శ్రీ కె. ఎమ్. మున్షీ ఉద్ఘాటించారు.

అణ్వస్త్రాల ప్రమాదాన్ని గురించి ప్రజలకు బోధపరచడానికి సమాచారోద్యమాన్ని ప్రారంభించాలని ఫిలిప్పైన్స్‌కు చెందిన శ్రీమతి పెక్‌సన్ ప్రతిపాదించారు.

ఈ సదస్సు ఫలితంగా అహింసా విధానాలలో శిక్షణగరిపే అంతర్జాతీయ కేంద్రం ఒకటి ఏర్పడగలదన్న ఆశాభావాన్ని అమెరికా ప్రతినిధి శ్రీ స్నీడెర్ వ్యక్తపరిచారు.

అహింసారంగంలో ఇండియా సాంకేతిక సహాయాన్ని అమెరికా తీసుకోవాలని ఆయన కోరారు.

డాక్టర్ సుశీలా నయ్యర్, శ్రీ వి. కె. ఆర్. వి. ఆర్. రావు మున్నగు వారుకూడా ప్రసంగించారు.

ఆడిటర్ - జనరల్ అధికారాలు, బాధ్యతలు

పార్లమెంటుకు ప్రభుత్వం త్వరలో ఒకబిల్లు సమర్పిస్తుందని శ్రీ మురార్జీ దేశాయ్ వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 18—

ఇండియా కంప్ట్రోలర్, ఆడిటర్-జనరల్‌ల అధికారాలను, బాధ్యతలను నిర్వచించే సమస్య మంత్రివర్గం స్థాయిలో పరిశీలనలో వున్నదని, వీటి విషయమై త్వరలో ఒక బిల్లును ప్రవేశపెట్టడం జరుగుతుందని ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నేడు లోకసభలో వెల్లడించారు.

శ్రీనాథ్ పాయ్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ ఈ విషయంపై ప్రభుత్వం కంప్ట్రోలర్, ఆడిటర్-జనరల్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదని. అప్పుడే బిల్లు కొంత తయారుచేయడం జరిగిందని తెలియజేశారు.

ఆడిటర్-జనరల్ అధికారాలపై నేడు ప్రశ్నోత్తరాల సమయంలో వాగ్వివాదం తిరిగి ప్రారంభమైనప్పుడు ఆయన పైసమాచారాన్ని తెలిపారు.

ఆడిటర్-జనరల్ విధులపై ఈ మధ్య రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ చేసినవ్యాఖ్యల పట్ల ఆడిటర్ జనరల్ అభిప్రాయాలను ఆర్థిక మంత్రి తెలుసుకోవాలన్న శ్రీ నాథ్ పాయ్ ప్రశ్నకు అనుమతింపవచ్చా లేదా అన్న విషయంపై 20 నిముషాలు చర్చ జరిగింది.

శ్రీ నాథ్ పాయ్ ప్రశ్న సమాచారాన్ని సేకరించాలనడంకంటె, చర్యతీసుకోవాలని సూచిస్తున్నదన్న కారణంగా అనుమతించ రాదని శ్రీ ప్రభాకర్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు.

శ్రీ ఎస్. ఎస్. మోరికూడా అభ్యంతరం చెప్పారు.

స్పీకర్ అనుమతితో శ్రీ మురార్జీదేశాయ్ తన సమాధానాన్ని చదివారు

ఆడిటర్ జనరల్ నివేదికలను పబ్లిక్ ఆకౌంట్సు కమిటీ పరిశీలించిందని. ఏ విషయంపైన అయినా ఆడిటర్ జనరల్‌ను వివరణ కోరే అధికారం ఆకమిటీకి వున్నదని ఆయన పేర్కొన్నారు.

రక్షణమంత్రిత్వశాఖ బడ్జెట్ డిమాండ్ల చర్చ సందర్భంలో శ్రీ కృష్ణమీనన్ ఆడిటర్ జనరల్ బాధ్యతల గురించి చేసిన కొన్ని వ్యాఖ్యలపై శ్రీ వి. కె. దేవ్ లేవనెత్తిన పాయింట్ ఆఫ్ ఆర్డరుపై స్పీకర్ తన రూలింగ్‌ను తరువాత ఇస్తారన్న విషయాన్ని శ్రీ ప్రభాకర్ జ్ఞప్తి చేశారు.

ఒక బిల్లును రూపొందించనిదే ఆడిటర్ జనరల్ బాధ్యతలపై తాను రూలింగ్ ఇవ్వజాలనని స్పీకర్ పేర్కొన్నారు.

ఆడిటర్ జనరల్ పార్లమెంటు ఉద్యోగి కాదు కాబట్టి ఆయన వద్దనుంచి అభిప్రాయాలను సభవారు మంత్రి ద్వారానే తెలుసుకోవలసి వుంటుందని ఆయన అన్నారు.

ప్రశ్నకు స్పీకర్ అనుమతిస్తు, ఆడిటర్ జనరల్ అభిప్రాయాలను బట్టి ఆడిటర్ జనరల్ అధికారాలు, బాధ్యతలు ఏమిటో తాను తెలుసుకోవ గోరానని తెలియజేశారు.

ఆర్థిక మంత్రి సభవారికి ఎట్టి ప్రకటన అందచేయ లేదని, అవసరమైన సమాచారాన్ని రాబట్ట వలసిందిగా ఒక మంత్రిని తాను బలవంతం చేయ లేనని, సభ వారు పబ్లిక్ ఆకౌంట్సు కమిటినుండి సమాచారాన్ని రాబట్టుకోవచ్చునని ఆ య న పేర్కొన్నారు.

ఆర్థిక మంత్రి ఇచ్చిన సమాధానం రాజ్యాంగ మర్యాదకు అనుకూలంగా వున్నప్పటికి, పూర్తిగా అసంతృప్తి కరంగా వున్నదని శ్రీనాథ్ పాయ్ విమర్శించారు.

రక్షణమంత్రి చేసిన కొన్ని వ్యాఖ్యల కారణంగా ఈ సమస్య ఏర్పడిందని. రక్షణ మంత్రివ్యాఖ్యలు ఆడిటర్-జనరల్ స్వేచ్ఛకు భంగకరమైనవిగా తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

ఆడిటర్-జనరల్ భాధ్యతలపై ఆర్థిక మంత్రిని ప్రశ్నించడం తనకు అర్థం కావడంలేదని శ్రీ ప్రభాకర్ అన్నారు రక్షణ మంత్రి ప్రసంగంపై ఆడిటర్-జనరల్ వైఖరిని ఆర్థికమంత్రి తెలుసుకోవాలని తాను కోరుతున్నట్టు శ్రీనాథ్‌పాయ్ అన్నారు.

"ఏ" నగరంగా మద్రాసు పరిగణన

ప్రస్తుతానికి లేదని లోకసభలో మంత్రిణి శ్రీమతి సిన్హా ప్రకటన

మద్రాసు, జూన్ 18— గత జనాభా లెక్కల ప్రకారం మద్రాసు నగరం జనసంఖ్య 20 లక్షలకు తక్కువేనని, కనుక అది "ఏ" తరగతి నగరంగా పరిగణించబడజాలదని ఆర్థికశాఖ డిప్యూటీ మంత్రిణి శ్రీమతి తారకేశ్వరిసిన్హా నేడు లోకసభలో ప్రకటించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు జీతాలు చెల్లింపు విషయంలో మద్రాసు నగరాన్ని "ఏ" తరగతి నగరంగా గుర్తించాలని ప్రతిపాదనలు వచ్చినవని, అయితే ప్రస్తుతం అలా పరిగణించ కూడదని ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీ ఉమానాథ్ ప్రశ్నకు సమాధానంగా ఆమె చెప్పారు,

ఈ విషయంలో మద్రాసు ముఖ్యమంత్రి సుంచికూడా అధికారయుతంగా ఎట్టి విజ్ఞప్తి రాలేదని కూడా ఆమె తెలియచేశారు.

బీహార్ ఎం. ఎల్. ఏ. శ్రీమతి మాయాదేవి అరెస్టు

భర్త హత్యకేసు సందర్భంలో

పాట్నా, జూన్ 17 — బీహార్ అసెంబ్లీలో కాంగ్రెసు సభ్యురాలు శ్రీమతి మాయాదేవిని నిన్న ఇక్కడ పోలీసులు అరెస్టు చేశారు.

ఆమె భర్త శ్రీ భగీరథ చౌధురి హత్య చేయబడిన సందర్భంలో ఆమెను పోలీసులు అరెస్టు చేసినట్టు తెలియ వచ్చింది.

ఆమెను అరెస్టు చేయడానికి భగల్పూరు సబ్ - డివిజనల్ ఆఫీసర్ వారంట్ జారీ చేశారు.

శ్రీమతి దేవిని పాట్నా సబ్ - డివిజనల్ ఆఫీసర్ ముందు హాజరుపరచగా భగల్పూరు సబ్ - డివిజనల్ ఆఫీసర్ కోర్టు ఆదేశంలోకి పంపుతూ ఉత్తరువు చేశారు.

శ్రీ చౌధరిని మార్చి 14 వ తేదీన భగల్పూరు జిల్లా మకన్‌పూరు గ్రామంలో హత్యచేశారు.

నైనిటాల్‌లోని ఖగోళ పరిశోధన కేంద్రం

నూతన భవనాలకు శ్రీ కబీర్ చే ప్రారంభోత్సవం

నైనిటాల్, జూన్ 18 ఉత్తర ప్రదేశ్ ఖగోళ పరిశోధనాలయ భవనాలకు నిన్న ఇక్కడ కేంద్ర శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ ప్రారంభోత్సవం జరిపారు.

దీనిని ప్రపంచంలో కల్లా ఆదర్శమైన ప్రాంతంలో నిర్మించిన కేంద్రంగా పేర్కొంటున్నారు.

8, 25 లక్షల రూపాయలతో నిర్మించిన ఈ భవనాలలో ప్రధాన కార్యాలయం భవనం 16అంగుళాల రిఫ్లెక్టర్, ఉపగ్రహ గమనాన్ని కనుగొనే కెమారావున్న టెలిస్కోప్ హౌస్. ఉపగ్రహ విషయాలను పరిశీలించే లేబొరేటరీ, సిబ్బంది గృహాలు, మున్నగునవి వున్నాయి.

లక్ష రూపాయల వ్యయంతో నిర్మిమవుతున్న మరొక టెలిస్కోప్ భవనం నిర్మాణం పూర్తి కావస్తోంది.

ప్రారంభోత్సవ సందర్భంలో శ్రీ కబీర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ ఖగోళ సంవత్సరంలో జరిపిన కృషికారణంగా ఈ పరిశోధనా కేంద్రం ఇదివరకే పేరు ప్రతిష్టలు తెచ్చుకొన్నదని పేర్కొన్నారు.

ఈ పరిశోధనా కేంద్రం ఉత్తరప్రదేశ్, ఇండియాలకు అంతర్జాతీయ ఖగోళ, రోదసి పరిశోధనా రంగంలో ఒక స్థానాన్ని కల్పించిందని ఆయన ఉద్ఘాటించారు.

దీనికి భారత ప్రభుత్వం సాధ్యమైనంత వరకు సహాయం చేసేట్టు చూస్తానని శ్రీ కబీర్ హామీ ఇచ్చారు.

అంతకు పూర్వం శ్రీకబీర్‌కు ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తాస్వాగతం చెబుతూ, ఈ పరిశోధనా కేంద్రానికి ఇవ్వబడు కేంద్ర ప్రభుత్వం ఎక్కువగా సాయపడడం వాంఛనీయమని అన్నారు.

ఉత్తరప్రదేశ్ గవర్నర్ డాక్టర్ విశ్వనాథ్‌దాస్ సభకు అధ్యక్షత వహించారు.

సంక్షేమ రాజ్యంలో సాంఘిక సంక్షేమం

ప్రధానాంశంగా వుండాలని బందరులో శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ ఉద్ఘాటన

గ్రామాలలో సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఉద్బోధ

బందరు, జూన్ 18—

యువ దేశం ప్రధానంగా సంక్షేమ రాజ్యం కాబట్టి, దేశ ప్రణాళిక, పరిపాలనా వ్యవస్థలలో కూడా, పోలీసు రాజ్యంలోవలె గాక, సాంఘిక సంక్షేమం ప్రధానాంశంగా వుండాలని కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ నిన్న ఇక్కడ ప్రసంగిస్తూ చెప్పారు.

ఇక్కడి హిందూ కాలేజి ఆడిటోరియం హాలులో వివిధ సాంఘిక సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యాన నిన్నఏర్పాటు చేయబడిన సభలో శ్రీమతి దేశముఖ్ ప్రసంగిస్తూ పైవిధంగా చెప్పారు.

ఈ సభకు జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఎ. కరీమ్ అధ్యక్షత వహించారు.

జిల్లా సాంఘిక సంక్షేమసలహా సంఘాలు ఏర్పాటు చేసే విషయాన్ని శ్రీమతి దేశముఖ్ ప్రస్తావించి, విశాల ప్రాతిపదికపై, ఉమ్మడి ప్రయోజనాల నిమిత్తం, సాంఘిక సేవా సంస్థల మండలిని ఏర్పాటు చేయడం అవసరమేనని చెబుతూ, దేశంలో గల వేలాది సాంఘిక సేవాసంస్థల సమన్వయాన్ని సాధించడ మనేది క్లిష్టమైన సమస్యయే కాగలదని చెప్పారు.

కొత్త పద్ధతులలో ఈ సంస్థలను నెలకొల్ప నవసరంలేదని, ప్రస్తుతమున్న సంస్థలు చక్కగా నను, సమర్థంగాను నిర్వహించబడడానికి కృషి చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో సాంఘిక సేవా కార్యక్రమాలను చేబట్టాలని ఆమె వాక్రుచ్చారు.

మనకు రాష్ట్ర వ్యాపితంగాను, అఖిల భారత స్థాయిలోను సంక్షేమ సంఘాలు వుండగా, జిల్లా ప్రాతిపదికపై ప్రత్యేక సంఘాల నిర్మాణం వలన ఏమంత ప్రయోజనంలేదని. సంక్షేమ కార్యక్రమాలు అమలుకు తగిన వనరులను సమకూర్చుకొనడమే ముఖ్యమైన సమస్య కాగలదని శ్రీమతి దేశముఖ్ తెలియజేశారు.

మన దేశంలో అమలుజరుగుతున్న సాంఘిక సంక్షేమ పథకాలను, సాధించిన విజయాలను ఆమె ప్రస్తావించి సంక్షేమం విషయమై అనేక శాసనాలు రూపొందించబడినవని. చెప్పారు.

సాంఘిక సేవా కార్యక్రమాలను వివరించే గ్రంథాలు విదేశాలలో4000 కాపీలు అమ్మకంకాగా, మనదేశంలో వీని అమ్మకం ప్రోత్సాహకరంగా లేవని. అమెరికాలో ప్రతివారు ఇటువంటి గ్రంథాన్ని కలిగివున్నారని. ఆమె తెలియజేశారు.

అందుచేత నేటి యువతరంవారిలో సాంఘిక సేవా దృక్పథం పెంపొందడానికి మనం కృషిచేయాలని శ్రీమతి దేశముఖ్ ఉద్బోధించారు.

అంతకుముందు, ఆహ్వాన సంఘాధ్యక్షురాలు, జిల్లాకలెక్టరు సతీమణి శ్రీమతి షిరీన్ కరీమ్ స్వాగతోపన్యాసమిచ్చారు.

అనంతరం శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ మహిళాసేవామండలిని దర్శించి, చేతివృత్తులు, కుట్టుమిషినులు, విభాగాలలో శిక్షణతరగతులను తిలకించారు.

బహిరంగ రంగస్థలానికి శంకుస్థాపన

అనంతరం, శ్రీమతి దేశముఖ్ లేడీస్ క్రికెట్ అసోసియేషన్ క్లబ్‌లో నిర్మించ తలపెట్టిన బహిరంగ రంగస్థలానికి (ఓపెన్ ఎయిర్ థియేటర్) శంకుస్థాపనచేశారు.

ఈ సందర్భంలో ఏర్పాటుచేయబడిన సమావేశానికి జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఏ. కరీమ్ అధ్యక్షతవహించారు.

ఈ రంగస్థల నిర్మాణానికి జిల్లాపరిషత్తు అధ్యక్షులు (శ్రీ ఎమ్. అంకినీడు విరాళమిచ్చారు.

ఈ సమావేశాలకు స్థానిక పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ సన్నాల వేణుగోపాలరావు, శ్రీ మండల సత్యనారాయణమూర్తి నాయుడు, తదితర పెద్దలు హాజరైనారు.

తెనాలి టౌన్ సైకిల్ రిక్షాల రవాణా సంఘం

తెనాలి, జూన్ 18— తెనాలి టౌన్ సైకిల్ రిక్షా రవాణా సంఘం సర్వసభ్య సమావేశం ఈ నెల 17వ తేదీన ఉదయం జరిగింది. శ్రీ పొట్లూరి శ్రీనివాసరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

సభవారు అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ డి. సంజీవయ్య ఎన్నికైనందుల ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ సారి ఎన్నికలలోకూడా ఆయనే ఎన్నిక కావాలంటూ తీర్మానాలను ఆమోదించారు.

తృతీయ ప్రణాళిక కాలంలో ఆహారోత్పత్తి

ఇండియా తన పదికోట్ల టన్నుల లక్ష్యాన్ని సాధించగలదని శ్రీ పాటిల్ విశ్వాసం

న్యూఢిల్లీ, జూన్ 18—

తృతీయ ప్రణాళికాంతానికి పదికోట్ల టన్నుల ఆహారోత్పత్తి లక్ష్యాన్ని సాధించడంలో తనకు "పూర్తి విశ్వాస" మున్నదని కేంద్ర ఆహార శాఖా మంత్రి శ్రీ ఎస్. కె పాటిల్ నేడు రాజ్యసభలో వివరించారు.

ఆహార రంగంలోని ఉత్పత్తులపై శ్రీ భూపేష్‌గుప్తా అడిగిన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, ద్వితీయ ప్రణాళిక కాలంలోని ఆహారోత్పత్తికి సంబంధించిన లెక్కలలో, ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ, ప్లానింగ్ కమిషన్‌వారు అంచనాలేసిన వాటిలో "పరస్పర వైరుధ్యాలు" వున్నదనే విషయాన్ని శ్రీ పాటిల్ ఖండించారు.

ఆహారోత్పత్తిని గురించి ప్లానింగ్ కమిషన్ ఒక ప్రకటన చేసిందని తనకు తెలియదని శ్రీ పాటిల్ అన్నారు.

తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలంలోని ఉత్పత్తి లక్ష్యం దాదాపు 8 కోట్ల టన్నులని, ఆ లక్ష్యాన్ని సాధించడం జరిగిందని ఆయన తెలియ జేశారు. కొన్ని సంవత్సరాలలో ఆహారోత్పత్తి మెరుగుగా వున్నదని, కొన్ని సంవత్సరాలలో లేదని ఆయన అన్నారు.

ద్వితీయ ప్రణాళికలో ఉత్పత్తి కావలసిన లక్ష్యం 10 కోట్ల టన్నులని, నిరాశావాదంకంటె, ఆశావాదాన్ని అనుసరించి ఈ ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలని కూడా ఆయన హెచ్చరించారు.

తృతీయ ప్రణాళికా కాలంలో 2 10 కోట్ల టన్నులు అదనంగా ఉత్పత్తి చేయవలసి వుండగా మొదటి ఏడాదిలో, 4 0 లక్షల టన్నులకు బదులు కేవలం పదిలక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి జరిగిందని, అయితే ఆహార శాఖా మంత్రి లక్షించిన ఉత్పత్తిని సాధించ గలమని ఆశించుతున్నారా అని శ్రీ భూపేష్ గుప్తా ప్రశ్నించారు.

శ్రీ పాటిల్ ఈ ప్రశ్నకు సమాధానమిస్తూ, గత రెండేళ్ళలో వార్షిక ఉత్పత్తి 6.50 కోట్ల టన్నుల నుంచి 7.30, 7.40 కోట్ల టన్నుల వరకు పెంపొందిందని, ఇదే విధంగా రాబోవు కాలంలో ఉత్పత్తి మరింత వృద్ధి కాగలదని అన్నారు.

ప్రభుత్వం సాధ్యమైన మేరకు తన కృషిని కొనసాగిస్తున్నదని ఈ లక్ష్యం నెరవేరగలదనుటలో తనకు పూర్తి విశ్వాస మున్నదని శ్రీ పాటిల్ వక్కాణించారు.

మరొక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధాన మిస్తూ ఇప్పుడే ప్రవేశపెట్టిన ప్యాకేజి పథకం వలితాలు రెండు, మూడు సంవత్సరాల పిదప గాని తెలియవని శ్రీ పాటిల్ అన్నారు.

అంతకు ముందు శ్రీరామ్ సహాయ్ ప్రశ్నకు ఉపమంత్రి శ్రీ భామన్ సమాధానమిస్తూ,

ధరవరలు

బులియన్ మార్కెట్

విజయవాడ, జూన్ 18—

విజయవాడలో :

బంగారం పాట్లా (10 గ్రాములు)	127-50
.. మూసా	127-00
సవరన్	101-50
వెండి 1 కి॥ గ్రా॥	215-00
.. 10 గ్రా॥	2-20
మచ్చదానులో : బంగారం రెడీ	128-75
ఫార్వర్డ్	126-75
సవరన్	100-00
వెండి 1 కి 11 గ్రా	220-00
వెండి 10 గ్రా	2-25
కలకత్తాలో : వెండి రెడీ	214-75
వెండి ఫార్వర్డ్	214-75
సవరన్	101-50
బొంబాయిలో : బంగారం రెడీ	125-15
ఫార్వర్డ్	123-15
సవరన్	98 00
వెండి రెడీ	214-70
ఫార్వర్డ్	215 20

బొంబాయి మార్కెట్

ఆముదం	160-50
వేరుశనగ	213-50
ఆవిసెగింజలు	39-84
వత్తిగింజలు	101-00

కొబ్బరికాయ ధరలు

విజయవాడలో : కొత్తవి వెయ్యి	175-00
వండువి ..	208-00
అమలాపురంలో : కొత్తవి వెయ్యి	145-00
వండువి ..	180-00
రాజమండ్రిలో	రు. 150-00
పాలకొల్లులో	రు. 148-00

అంబాజీపేట కురిడీకాయ ధరలు

గండేరా (1000 కి)	రు. 275-00
గండేరా చిన్నకాయ	రు. 230-00
గటగటా ..	రు. 264-00

గోతాముల ధరలు

గోతాములు 100 కి : డి॥డబ్ల్యు.	140-00
ఫార్వర్డ్ జూన్	118-50
బారదంపులు 10 కి :	118-00

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, జూన్ 18— విజయవాడ వ్యవసాయ మార్కెటింగ్ ఆఫీసరు నేడు అందజేసిన ఉత్పత్తి దారుల పద్దనుండి కొను గోలుచేయ బోకు ధరలు.

(ఒక క్వింటాల్ : 100 కిలోగ్రాములు. లేక 220½ పౌనులు)

ధాన్యం

నిండుబస్తా : విజయవాడ	43-62
.. కాకినాడ	42-66
అక్కుబస్తా : విజయవాడ	36-94
.. తాడేపల్లిగూడెం	37-17
.. కాకినాడ	38-16
.. అముదాలవలస	36-33
నన్నకృష్ణకాటుకలు : తాడేపల్లిగూడెం	38-82
నన్నాలు : అముదాలవలస	37-33
మొలగొలుకులు : నెల్లూరు	46.00

మిల్లు బియ్యం

నన్నాలు : విజయవాడ	62-50
.. అముదాలవలస	61-66
అక్కుబస్తా : విజయవాడ	57-00
.. తాడేపల్లిగూడెం	57-43
.. కాకినాడ	58-05
.. అముదాలవలస	58-75
నన్నకృష్ణకాటుకలు : తాడేపల్లిగూడెం	63-51
నంబర్లు : కాకినాడ	71-00
.. చిత్తూరు	72-29
మొలగొలుకులు : నెల్లూరు	74-00

వేరుశనగ

కాయలు : విజయవాడ	58-31
.. నంద్యాల	63-12
.. ఆదోని	66-87
.. విజయనగరం	60-47
పప్పు : విజయవాడ	84-50
.. నంద్యాల	81-25
.. ఆదోని	87-50
.. విజయనగరం	88-48
నూనె : విజయవాడ	182-00
.. నంద్యాల	170-00
.. ఆదోని	174.78
.. విజయనగరం	186 67

అపరాలు

కందులు: విజయవాడ	41-00
.. గుంటూరు	42-00
మినుములు : విజయవాడ	75-00
.. గుంటూరు	76-00
.. అముదాలవలస	64 75
పెసలు : విజయవాడ	54-00
.. గుంటూరు	55-00
.. అముదాలవలస	56.19
శనగలు : విజయవాడ	46-00

బెల్లం

మొదటిరకం, అనకాపల్లి :	52-10
మూడవరకం, ..	48-30
మొదటిరకం, చిత్తూరు :	47-27
మూడవరకం, ..	35-85

జీడిపప్పు

పేపుపాలెంలో : అమెరికన్ రకం	454-55
.. దేవాలీ	400-00
.. బద్దలు	395-45
.. ముక్కలు	309-99

స్థానిక సంస్థల నుంచి ఎగువ సభకు ఎన్నిక

నిజామాబాద్ నుంచి శ్రీ హన్మంత రెడ్డి విజయం

నిజామాబాద్, జూన్ 18— స్థానిక సంస్థల నియోజకవర్గంనుంచి రాష్ట్ర ఎగువ సభకు జరిగిన ఎన్నికలలో శ్రీ చౌటుపల్లి హన్మంతరెడ్డి అత్యధిక మెజారిటీతో ఎన్నికయ్యారు.

ఓట్ల వివరాలు :

శ్రీ చౌటుపల్లి హన్మంతరెడ్డి	127
శ్రీ శ్రీపతి	61

మరొక అభ్యర్థి శ్రీ కోటిరెడ్డికి ఒక్క ఓటుకూడ రాలేదు.

మొత్తం పోలైన ఓట్లు	188
చెల్లనివి	4

శ్రీ హన్మంత్ రెడ్డి రాష్ట్ర ఎగువ సభకు ఎన్నిక గావడం ఇది మూడవసారి.

చిలకలూరిపేటలో ప్రభుత్వ ఆసుపత్రి

అభివృద్ధి చేయాలని రాష్ట్ర మంత్రికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 18—గుంటూరు జిల్లా చిలకలూరిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గత ఐదు మాసాలనుంచి డాక్టరు లేదని చిలకలూరిపేట పట్టణ యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సి. ఎస్. రామశర్మ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రికి ఒక మెమొరాండం సమర్పించారు.

గత ఇరవై సంవత్సరాలుగా స్థానిక నిధులతో నిర్వహింపబడుతున్న చిలకలూరి పేట ఆసుపత్రి క్రిందటి ఏడాదిలోనే ప్రభుత్వ ఆసుపత్రిగా మారినదని, స్థానికనిధులతో నిర్వహింపబడుతున్నప్పుడు ఈ ఆసుపత్రిలో వైద్య సౌకర్యాల నిమిత్తం మూడు వేల రూపాయలు వ్యయం చేయబడేదని, అయితే ప్రభుత్వం గత ఏడాది నుంచి వెయ్యి రూపాయలనే మంజూరు చేస్తున్నదని ఆ మెమొరాండంలో తెలియజేశారు.

అందుచేత ఈ ఆసుపత్రిలో వెంటనే డాక్టరును నియమించాలని కోరుతూ, ఆసుపత్రిలో 30 పడకలను కూడ ఏర్పాటు చేయాలని మెమొరాండంలో సూచించారు.

ఆసుపత్రి నిర్వహణ కార్యక్రమాలకు సరిపోయే విధంగా సిబ్బందిని నియమించాలని, ఇతోధిక వైద్య సౌకర్యాలను కలుగజేయాలని మెమొరాండంలో కోరారు.

శ్రీ అజిత్ సింగ్‌కు విజయవాడలో వీడ్కోలు

విజయవాడ, జూన్ 18 — విజయవాడ మున్సిపల్ స్పెషల్ ఆఫీసరు, కమీషనరుగా రెండున్నర సంవత్సరాలు పనిచేసి విశాఖపట్నం స్పెషల్ ఆఫీసరు, కమీషనరుగా బదిలీ అయిన శ్రీ అజిత్ సింగ్ గౌరవార్థం మొన్న సాయంత్రం శ్రీ మల్లెల శ్రీరామమూర్తి, శ్రీ షెరీఫ్ ఐ, హుస్సేన్ అహమ్మద్ అల్పాహారవిందు జరిపారు. కొత్త కమీషనరు బషీర్ అహమ్మద్ పుర ప్రముఖులు ఈ విందుకు హాజరైనారు.

శ్రీ అజిత్‌సింగ్ మొన్న సాయంత్రం రైలులో విశాఖపట్నం వెళ్ళినప్పుడు మనమైన వీడ్కోలు ఇవ్వబడింది. మున్సిపల్ కమీషనరు నిబ్బంది, సబ్ కలెక్టర్ శ్రీ గిరి, షాన్‌బాగ్. మల్లెలశ్రీరామమూర్తి, ఖుద్దూస్ శ్రీ కె. ఎల్. ఎస్. ప్రసాద్, శ్రీ వి. బెనర్జీ షెరీఫ్ ఐ, హుస్సేన్ ప్రభృతులు పూలమాలలువేసి, అభినందనలుతెల్పి వీడ్కోలు యిచ్చారు. అజిత్‌సింగ్ కృతజ్ఞతపూర్వకంగా వందనాలర్పించారు.

బీదవిద్యార్థులకు ఉచిత విద్యాసౌకర్యాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 18— పేద తల్లిదండ్రులను కలిగివున్న బాల బాలికలకు ఎస్. ఎస్. ఎల్. సి. బహుజాతర్ సాధక పాఠశాలలో 12వ తరగతి వరకు ఉచిత విద్యాసౌకర్యాలు కలుగజేయడానికి ప్రభుత్వం తలపెట్టినట్టు ఇక్కడకు తెలియవచ్చింది.

నెలకు 100 లకు మించని ఆదాయం గలవారి పిల్లలకు మాత్రమే ఈ సౌకర్యాలు వుంటవని తెలియవచ్చింది.

మిర్చి

మిర్చి దేశవాళి గుంటూరులో :	200-00
.. జి. 2 రకం ..	190-00
.. చర్లరకం ..	215-00
వెల్యు : గుంటూరులో	580-00

మామిడి పండ్లు

విజయవాడలో 1000 కి	90-00
నుంచి	100-00

నిమ్మకాయలు

విజయవాడలో 1000 కి	8-00
నుంచి	15-00

పసుపు

నుగ్గిరాలలో : కొమ్ములు	128-00
కాన్పూరు	132-00
కడపలో : కొమ్ములు	135-00
దుంపలు	121-00
పేకూరుపేట	140-00

లఘు పరిశ్రమల మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య విజయవాడలోని స్టార్ ఇండస్ట్రీస్‌ను సందర్శించి అక్కడ తయారైన కారు డిస్కులను పరిశీలిస్తున్నప్పటి చిత్రం

మాధ్యమిక పాఠశాలల నిర్వహణ బాధ్యత

పంచాయతీ సమితులకు అప్పగిస్తామని ప్లానింగ్ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 18—

రాష్ట్రంలోని మాధ్యమిక పాఠశాలల నిర్వహణ బాధ్యతలను పంచాయతీ సమితులకు అప్పగిస్తామని రాష్ట్ర ప్రణాళికా శాఖమంత్రి డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి మొన్న నిక్కడ ప్రసంగిస్తూ చెప్పారు.

హైదరాబాద్ జిల్లా పంచాయతీ సమితుల సమావేశం ఈ నెల 14వ తేదీన ఇక్కడ ఏర్పాటుచేయబడింది, ఈ సమావేశానికి డాక్టర్ చెన్నారెడ్డిగారు అధ్యక్షత వహించిన సందర్భంలో ప్రసంగిస్తూ, పంచాయతీ సమితుల అధికారుల మాధ్యమిక పాఠశాలల నిర్వహణ బాధ్యతలను స్వీకరించి, సమర్థవంతంగాను, చక్కగాను నిర్వహించగలదనే నమ్మకం తనకు కలదని చెప్పారు.

హైదరాబాద్ జిల్లాలోని మిడిల్‌స్కూళ్లలో కార్యక్రమాలు చక్కగా కొనసాగే నిమిత్తం ఈ విద్యా సంవత్సరంలో అదనంగా 96మంది ఉపాధ్యాయులు నియమింప గలరని, రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ వి. సి. వామన రావుగారు తెలియజేశారు.

కాకినాడలో చుట్టల పనివారల సమావేశం

నూతన కార్యవర్గం ఎన్నిక

కాకినాడ, జూన్ 18— కాకినాడ జగన్నాధపురం బ్రేడ్ యూనియన్ కార్యాలయ ఆవరణలో జూన్ 10వ తేదీన చుట్టల పనివారల సర్వసభ్య సమావేశం శ్రీ గుండు వెంకట్రాజు అధ్యక్షతను జరిగింది. సమావేశంలో శ్రీ సి.వి.కె. రావు ప్రసంగించారు.

శ్రీయుతులు బొడ్డు అప్పారావు, నీలపిల్లి వీరభద్రరావు, వినుకోట తాతబ్బాయి సంఘ నిర్మాణాన్నిగురించి చుట్టలపనివారల యిబ్బందులు గురించి ఉపన్యసించారు.

చుట్టల పనివారల కనీస వేతనాలు, యితర హక్కులు, బోనసు వెంటనే అమలు పెట్టాలని, ఫ్యాక్టరీ యాక్ట్ పెట్టక్లు లేబరు ఆఫీసర్లు, లేబరు కమీషనరు కార్మిక హక్కులు అమలు పర్చుటకు కట్టుదిట్టంగా పనిచేయాలని సమావేశంలో తీర్మానించారు.

నెల్లూరులో జరగబోయే ఆంధ్రప్రదేశ్ చుట్టల పనివారల ప్రథమ మహాసభకు కాకినాడ యూనియను నుంచి అయిదుగురు ప్రతినిధులను పంపాలని తీర్మానించారు. కాకినాడ రామదాస్ బ్రూస్సుపోర్టు కంపెనీ 150 మంది వర్కర్లను అక్రమంగా పనినుంచి తొలగించడాన్ని, సమావేశం నిరసిస్తూ ప్రభుత్వము వెంటనే తోర్యం కలుగజేసి తొలి పనిలో పెట్టించాలని తీర్మానించారు. కాకినాడ యూనిటీరింగు వర్కర్ల కోర్కెలను, బోనసు యితర సదుపాయములను వెంటనే యజమానులు అమలు పెట్టాలనికూడ తీర్మానించారు.

ఈ దిగువ పూరితో కార్య నిర్వాహకులను ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు:- శ్రీ గుండు వెంకట్రాజు; ఉపాధ్యక్షులు :- శ్రీ బొడ్డు సత్తిరాజు, కార్యదర్శి శ్రీచొక్కా మునిరాజు; సహాయ కార్యదర్శి శ్రీ నీలపిల్లి వీరభద్రరావు; కోశాధికారి: కోలా రంగనాయకులు. మరి 13 మంది సభ్యులను ఎన్నుకొన్నారు.

సిమ్లాలో స్వల్ప భూకంపం

సిమ్లా, జూన్ 18— నిన్న ఉదయం సిమ్లాలోను, పరిసరప్రాంతాలలో స్వల్పంగా భూకంపం సంభవించినట్టు తెలుస్తున్నది.

పిఠాపురంలో బహిరంగ నాటకశాల

25 వేల రూపాయల ఖర్చుతో పురపాలక సంఘంచే ఏర్పాటు

పిఠాపురం, జూన్ 18 — లలితకళల అభివృద్ధికై పిఠాపురం మునిసిపాలిటీవారు సుమారు 25 వేల రూపాయలు వెచ్చించి, ఒక ఆదరణీయమైన బహిరంగ నాటక చెల్లెలు కాలను నిర్మించారు. కళలను ప్రోత్సహించు టకు, నాటిక, నాటకముల పోటీలను ఈ నెల 5 నుంచి 9 వ తేదీ వరకూ నిర్వహించారు.

శాసనసభ్యులు శ్రీ రావు బావన్న డాక్టరు, టి. సత్యనారాయణ మునిసిపలు కమిషనరు శ్రీ ఎ. సుబ్బారావు తాలూకా కాంగ్రెస్ ప్రెసిడెంటు శ్రీ యాళ్ళ సూర్యనారాయణ, కవిరాజహంస శ్రీ బాలాంత్రపు వెంకటరావు, శ్రీయుతులు అవంత సోమసుందరం, దానరి లక్ష్మణకవి పాలంకి సుబ్రహ్మణ్య శర్మగారలు ఈ పోటీలకు హాజరై తమ సందేశాలను అందజేశారు.

ఈ పోటీలలో ఉత్తమ నాటకముగా మూలపేట సర్వోదయ యువజన మిత్ర మండలివారు సమర్పించిన "ఇదేమిటి" ఎన్నుకో బడింది. ఉత్తమ నాటికగా పిఠాపురం మునిసిపల్ ఎంప్లాయీస్ డ్రమెటిక్ అసోసియేషన్ వారు సమర్పించిన "అమరత్యాగి" ఎన్నుకొన్నారు. ఉత్తమ నటులుగా "ఇదేమిటి"లో ప్రసాదం పాత్రధారి శ్రీ కె. సూర్యారావు. "అమరత్యాగి"లో కృష్ణరాయలు పాత్రధారి శ్రీ డి. రామకృష్ణరావుగారలను ఎన్నిక చేశారు. శ్రీయుతులు శ్రీ సాంబశివరావు, యస్. కుక్కుటేశ్వరావులకు ద్వితీయ స్థానం లభించింది. ప్రథమస్థానం కుమారి దువ్వ పొన్నాక్షికి, ద్వితీయస్థానం, కుమారి యస్. పద్మకు లభించాయి.

"మనోరమ" బస్సు సర్వీసు

వారానికి నాలుగుసార్లు నడపడానికి నిర్ణయం

హైదరాబాద్, జూన్ —18 వినోద యాత్రాబస్సు సర్వీసు "మనోరమ" కు యాత్రికుల రద్దీ ఎక్కువగా నుండుటచేత, ఈ సర్వీసును వారానికి నాలుగు సార్లు నడపడానికి నిశ్చయించినట్టు తెలియ వచ్చింది.

వచ్చే వారంనుంచి, మామూలుగా ఇప్పటివలె గాక, ఆది, మంగళ, గురువారాలలో పాటుగా, శనివారం కూడా ఈ సర్వీసు నుండగలదని తెలియవచ్చింది.

ఈ నెల 21 వ తేదీ నుంచి "మనోరమ" బస్సు ఉదయం 9 గంటలకు ఇక్కడ బయలు దేరుతుంది.

వివాహమహోత్సవం

కాకినాడ, జూన్ 16-డాక్టర్ సి.రామన్న వంతులుగారి ద్వితీయ పుత్రుడు చి॥ కాళిదాసు (జీల్‌గోరా లోని సెంట్రల్ వ్యూయల్ రీసెర్చి స్టేషన్‌లో సైంటిస్ట్ అసిస్టెంట్) కు, కాకినాడ ఇన్‌కంటాక్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పానుగంటి రామారావుగారి జ్యేష్ఠ పుత్రిక చి॥ సౌ॥ లక్ష్మీకికి వివాహం వైభవంగాజరిగింది.

మెడ్యూలు కులాల విద్యార్థుల వసతి గృహాలు

నిర్వహణకై నల్లగొండ జిల్లా పరిషత్తుకు రు. 39 వేలు మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 18— నల్లగొండ జిల్లాలోగల ఏడు కుటుంబ నియంత్రణ చికిత్సాలయాల నిర్వహణను కొనసాగింప వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పరిషత్తుకు ఆదేశాలు పంపినట్టు తెలియవచ్చింది.

ఈ ఏడు చికిత్సాలయాలు, పెద్దవూర, మోటకొండూరు, పాములపాడు, మర్రిగూడా, నక్రేకల్లు, పెనుపాడు, చౌటపల్లి, గ్రామాలలో వున్నవి.

జిల్లాలోని మెడ్యూలు కులాల విద్యార్థుల వసతి గృహాలను, నిర్వహించే నిమిత్తం, ప్రభుత్వంవారు జిల్లా పరిషత్తుకు 39 వేల రూపాయలు మంజూరు చేశారు. ఈ డబ్బును నాలుగు నెలల కాలంవరకు నిర్వహించడానికి వినియోగిస్తారు.

నల్లగొండజిల్లా మునుగోడు పంచాయతీ సమితి, సర్వేలో ఒక గ్రామీణ వర్క్‌షాపును ఇరవైవేల రూపాయల వ్యయంతో నిర్మించే పథకాన్ని ఆమోదించింది.

ఈ వర్క్‌షాపులో వ్యావసాయక పనిముట్లు వుత్పత్తి చేయబడతాయి. వీని వుత్పత్తిలో శిక్షణకూడ గరుపబడుతుంది.

రంగాపురం యువజన సంఘం

ప్రథమ సమావేశ సందర్భంలో నాటక ప్రదర్శనం

రంగాపురం, జూన్ 18—రంగాపురం యువజనసంఘం అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నికలు (62-63) ఈ మధ్య జరిగినవి. శ్రీయుతులు ముసలకపాటి వెంకటేశ్వరరాజు, ఎన్. సి. రామకృష్ణమాచార్యులు అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైనారు. తరువాత యువజనసంఘం ప్రథమ సమావేశమునకు శ్రీ ముప్పిడి వెంకటరామమూర్తి అధ్యక్షత వహించారు. యువజన సంఘం కట్టుబాట్లను గురించి పలువురు మాట్లాడినారు. తరువాత మంగళంతో సభ ముగిసింది.

అర్ధరాత్రి రంగాపురం (యువజనసంఘం) శ్రీ వెంకటేశ్వర నాట్యమండలివారు "అన్నా చెల్లెలు"నాటకాన్ని ప్రదర్శించారు. ఇందులో ఎన్. సి. ఆర్. ఆచార్యులు, ఎన్. సత్యం, ఎమ్. వి. రాజు, ఆర్. వి. రాజు, మల్లిక్, పి. రాము, సి. హెచ్. వి. రావు, కుమారి లక్ష్మి, ఎం. ఎస్. రావు అద్వితీయంగా నటించారు. తరువాత "సాని సంసారి" "పెద్దమనుష్యులు" నాటకాలకు ప్రారంభోత్సవం జరిపారు.

వీరవాసరం బ్లాకుకు ప్రారంభోత్సవం

జిల్లా కలెక్టర్ సర్దార్ ఖాన్‌చే

వీరవాసరం, జూన్ 18—

భీమవరం తాలూకా, వీరవాసరం (ప్రీఎక్స్‌టెన్షన్.) బ్లాకును జూన్ 11 వ తేదీన ప్రారంభోత్సవం జరిగింది, పశ్చిమగోదావరిజిల్లా కలెక్టర్ జనాబ్ వై. యం. సర్దార్‌ఖాన్ జ్యోతిని వెలిగించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభకు పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపిరాజు అధ్యక్షత వహించారు.

కలెక్టర్‌కు, చైర్మన్‌కు బ్లాకు తరపున శ్రీమద్దాల బాలాజీరావు వినతిపత్రాలను సమర్పించారు. శ్రీయుతులు కె. విజయసరసింహరాజు, నాదు వెంకట్రామయ్య (ఎం. ఎల్. ఏ). మూర్తిరాజు (ఎం.ఎల్.ఏ) మద్దాల శ్రీరంగనాయకులు ప్రభృతులు హాజరయ్యారు.

అతిథులకు అల్పాహారవిందు ఏర్పాటు చేయబడింది. సభానంతరం ఫిలిం ప్రదర్శనం, "క్రికెటింగు," "చైర్మన్" అనే నాటకాల ప్రదర్శనలను ఏర్పాటుచేశారు. సభకు పెక్కుమంది పురజనులు, చుట్టుప్రక్కల గ్రామాలనుంచి ప్రజలు హాజరయ్యారు. శ్రీరామభద్రరాజు గారివందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

శ్రీ సంజీవయ్యకు అభివందనలు

తెనాలి, జూన్ 18— తెనాలి టౌన్ మునిసిపల్ ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం ఈ నెల 17 వ తేదీన జరిగింది. ఈ సమావేశానికి ఆంధ్రమునిసిపల్, స్థానిక బోర్డుల జాతీయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కోటగిరి వారయ్య అధ్యక్షత వహించారు.

సభవారు శ్రీ దామోదరం సంజీవయ్యను అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నుకొన్న శ్రీ నెహ్రూ, ఇందిరాగాంధి, దామన్ ప్రభృతులకు ధన్యవాదాలర్పిస్తూ రెండు తీర్మానాలను ఆమోదించారు.

భద్రావతి బిరన్ అండ్ స్టీల్ వర్క్స్ సంస్థను, ప్రత్యేక ఉక్కు ఉత్పత్తి ఫ్యాక్టరీగా రూపొందింప దగునని, కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఈనెల 16వ తేదీన భద్రావతిలో మాట్లాడు తూ సూచించారని భద్రావతినుంచి వార్త.

గుంటూరు జిల్లాలో బస్సు ప్రయాణీకుల ఇబ్బందులు

రాష్ట్ర రవాణాశాఖ మంత్రికి మెమొరాండం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 18—

గుంటూరు జిల్లాలో బస్సు ప్రయాణీకుల ఇబ్బందులను వివరిస్తూ, గుంటూరు జిల్లా బస్సు ప్రయాణీకులసంఘం కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ సి. ఎస్. రామశర్మ, రాష్ట్ర రవాణాశాఖమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తికి ఒక మెమొరాండం సమర్పించారు. జిల్లాలో గల వివిధరూట్లలో బస్సుల సంఖ్యను ఎక్కువ చేయాలని, ప్రయాణీకుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని బస్సు ట్రిప్పులను కూడ ఎక్కువ చేయాలని మెమొరాండంలో కోరారు.

కొన్ని రూట్లలో బస్సులు చెడిపోయి వున్నవనే కారణంచేత, రోజుల తరబడి రాక పోకలను ఆపి వేయడం జరుగుతున్నదని, ఇందువలన ప్రయాణీకులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, అందుచేత నిర్ణీత వేళల ననుసరించే బస్సుల రాక పోకలు జరపాలని విజ్ఞప్తి చేశారు.

ప్రైవేటు బస్సుల సంఖ్య కంటె, ప్రభుత్వ బస్సుల సంఖ్య తక్కువగా వున్నదని, తక్కువ దూరం వెళ్ళే ప్రయాణీకులకు తగిన ప్రయాణ సౌకర్యాలు లేవని తెలియ జేశారు.

బస్సులలో వున్న ఆర్. టి. సి. సిబ్బంది ప్రయాణీకుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్నారని, పై విషయాలను సాకల్యంగా పరిశీలించి తగు చర్యలు తీసుకొనవలసిందిగాను మంత్రిగారికి విజ్ఞప్తి చేశారు.

ప్రకృతి ఆరోగ్య జీవనంపై ఉపన్యాసాలు

విజయవాడ, జూన్ 18 — స్థానిక రామమోహన గ్రంథాలయంలో నేటినుంచి 21వ తేదీవరకు ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి 7½ గంటలవరకు ప్రకృతి ఆరోగ్య జీవనంపై ఉపన్యాసాలుంటాయి.

వీటికి లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు అధ్యక్షత వహిస్తారు. విజయనగర రాజకుమార్ శ్రీ పి. వి. గజపతి రాజు ఉపన్యాసాలిస్తారు.

అనంతపురం ప్రభుత్వ కళాశాల కమిటీ నియామకం

అనంతపురం, జూన్ 18— గవర్నమెంటు ఆర్ట్స్ కాలేజికి విద్యార్థులను నెలెక్టు చేయడానికి ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. దానిలో ప్రిన్సిపాల్ శ్రీ. టి. ఆర్. దీనదయాలు, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ జె. సి నాగిరెడ్డి. శాసన సభ్యుడు శ్రీ వి ఆంధోని రెడ్డి వున్నారు.

కర్నూలు జిల్లా పంచాయతీ సమితి అధ్యక్షుల సంఘానికి అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ పై. వి రాఘవరెడ్డి

నెల్లూరులో బస్సు స్టాండ్‌వద్ద కొట్లాట

ఒక వ్యక్తి మరణం

నెల్లూరు, జూన్ 18— నెల్లూరు బస్ స్టాండ్‌లో నిన్నమధ్యాహ్నం స్థానిక బస్ రవాణా సర్వీసు ఉద్యోగి బి. మరియన్న, బస్ కండక్టర్ మద్దినేని రమణయ్య చౌదరి మధ్యజరిగిన సంఘర్షణలో మరియన్నచాతిపై తీవ్రంగా కత్తిపోట్లు తగిలి ఆసుపత్రికి తీసికొని వెడుతుండగా దారిలో ఆతడు మరణించినట్టు తెలుస్తున్నది. రమణయ్య చౌదరికి కూడా కత్తిపోట్లు తగిలినవని, అతనిని ఆసుపత్రిలో చేర్చారనితెలుస్తున్నది.

ఈ ఇరువురికి చాలకాలంనుంచి విరోధం వున్నట్టు, నిన్న బస్సు వేళల విషయంలో ఇరువురికి వాగ్యుద్ధం రేగి ఈ సంఘటనకు దారి తీసినట్టు తెలుస్తున్నది, వార్త అందిన వెంటనే డ్యూటీలోవున్న పోలీసు కానిస్టేబిల్ అప్రాంతానికి వెళ్ళాడు.

నెల్లూరు పోలీస్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీ ఆర్. ప్రభాకరరావు అధ్యక్షతన పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ అప్పలరాజు మృతి

పిఠాపురం, జూన్ 18— పిఠాపురం తాలూకాలో ప్రముఖ భూస్వామి, శ్రీ బుర్రా అప్పలరాజు వారి స్వగ్రామం "మల్లాం"లో ఈ నెల 9 వ తేదీన స్వర్గస్థులయ్యారు. వీరి వయస్సు 63 సంవత్సరాలు. వీరు కాకినాడలో నున్న శ్రీ రామదాసు మోటారు ట్రాన్సు పోర్టు కంపెనీకి డైరెక్టరు, శ్రీ రామా మోటారు వైనాన్సు కార్పొరేషన్ మేనేజింగ్ పార్టనరు, శ్రీ భాస్కరా ఆటో అండ్ జనరల్ ఏజెన్సీస్ పార్టనరు.

వీరు తమ తల్లి దండ్రుల జ్ఞాపకార్థం మల్లాం గ్రామములో లోకలువండు ఆసుపత్రి భవనం కట్టించారు విరవ గ్రామంలో హెల్తు సెంటరు భవనమునకు పది వేలరూపాయల విలువగల భూమిని విరాళం యిచ్చారు

ఆకాశవాణి

బుధవారం, జూన్ 20

(శక 1884 జ్యేష్ఠ 30)

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని : (హైదరాబాద్ నుంచి రిలే), 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత కచేరి, 7-30 హైదరాబాద్ వలె, 8-00 ఆంగ్లమున వార్తలు. మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 మహిళా సమాజం : (హైదరాబాద్‌నుంచి రిలే), 1-30 మణిమాల, 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 బొమ్మరిల్లు-పాటలు, 7-45 లలిత సంగీతం - ఎమ్. దుర్గాప్రసాద్, 8-00 నాటిక : (హైదరాబాద్ నుంచి రిలే). 8-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం, 8-55 పార్లమెంటులో ఈవేళ, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 లలిత సంగీతం : ఎమ్. దుర్గాప్రసాద్, 9-30 ఆంగ్ల ప్రసంగం, 9-45 వి. ఎల్. ఖానకిరామ్ : వీణ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని : భాగవత విమర్శావళి; ద్రువకుమార కృత భాగవత స్తుతి; గజేంద్ర కృత భాగవత స్తుతి గోవిందా గీతాలు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత కచేరి; (విజయవాడనుంచి రిలే) 7-30 వి. వి. వెంకటేశన్, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-30 హిందూస్తానీ సంగీత కచేరి : రాగజహార్. మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం: (విజయవాడ నుంచి రిలే), 1-00 మహిళా సమాజం, 1-30 ఉత్తమరావ్ పాటిల్ : ఖయాల్, 1-50 తెలుగులో వార్తలు, 2-00 హైదరాబాద్ బి వలె. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 ఆదాన్ ప్రదాన్: తెలుగూ కాపీరైట్ సాహిత్య ఉదహరణాత్మక ప్రసంగం (హిందీ) పి. రామమూర్తి 'ఠేణు' 7-30 శ్రోతలుకోరిన పాటలు, 8-00 అంతర్జాతీయ : నాటిక - రక్షస: వి. ఎస్. వి. దీక్షితులు 'ఉషశ్రీ' 8-30 ఆంగ్ల ప్రసంగం, 8-40 అలీఅక్బర్ ఖాన్ : సరోద్, 8-55 పార్లమెంటులో ఈవేళ 9-00 ఆంగ్లమున వార్తలు, 9-30 ఆంగ్ల ప్రసంగం, 9-45 సుగమ్ సంగీత్, 10-00 ఉత్తమరావ్ పాటిల్ : ఖయాల్, 10-30 వాతావరణ సూచన: ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ (4,990 కిలో సై)

ఉ॥ 6

అల్జీరియాలో వౌర్జన్యకాండకు స్వస్తి

"భూదగ్ధ" ఉద్యమాన్ని వెంటనే నిలిపివేయాలని రహస్య సైనిక సంస్థ ఆదేశం

అల్జీర్స్, జూన్ 18—

యూరోపియన్‌లు దేశం విడిచి వెళ్ళరాదని, భూదగ్ధ విధానాన్ని నిలిపివేయవలెనని అల్జీరియా రహస్య సైనికోద్యమ సంస్థ నిన్న రాత్రి ఆదేశించింది.

అల్జీరియాలోని యూరోపియన్-ముస్లిం ప్రజలమధ్య సహకారం పెంపొందడానికి తాత్కాలిక ప్రభుత్వంలోని నేషనలిస్టు ప్రతినిధి చాకీ ముస్తాఫా చేసిన ప్రతిపాదనలను తాము ఆమోదించినట్టు రహస్యసైనికోద్యమ సంస్థ నిన్నరాత్రి రేడియోలో ప్రకటించింది.

అల్జీరియాలో తిరిగి శాంతి, భద్రతలు నెలకొనడానికి అవసరమైన ఈ ప్రతిపాదనను రూపొందించడంలో రహస్య సైనికోద్యమ సంస్థ తోడ్పడిందని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

రహస్య సైనికోద్యమ సంస్థ తమ వౌర్జన్యకాండను విరమిస్తే దౌర్జన్యకారులకు, అల్జీరియా రక్షణ దళంలోని యూరోపియన్‌లకు క్షమాభిక్ష ఇవ్వగలమని ముస్తాఫా చెప్పినట్టు ఆ రేడియో ప్రకటించింది.

"నేటి అర్ధరాత్రి నుంచి విధ్వంసక కార్యక్రమాలు ముగుస్తాయి" అని రేడియో ప్రకటించింది.

నిన్న ఉభయుల మధ్య కుదిరిన ఒడంబడిక అన్నుల జోక్యాన్ని తొలగించిందని ఆ రేడియో వ్యాఖ్యత చెప్పారు.

అల్జీరియా మహత్తర దేశం కాగలదని, అల్జీరియా పునర్నిర్మాణంలో యూరోపియన్‌లు ప్రముఖ పాత్ర నిర్వహించగలరని ఆ రేడియో తెలియ జేసింది.

రహస్య సైనికోద్యమ సంస్థ రేడియో నాటక పక్కిలో ఈ క్రింది ప్రకటనలు జేసింది:

'సిగరెట్ లైటర్‌ను ఈ రాత్రి వెలిగించకండి'.—ఈ ప్రకటనకు శ్రోతలు ఈ విధంగా వ్యాఖ్యనించారు: సహారాలోని పెట్రోలు, సహజ వాయువు బావులను ధ్వంసంచేయడానికి ఉద్దేశించిన కార్యక్రమాలను రద్దుచేయండి.

"స్విమ్మింగ్‌పూల్స్‌లో నీరు పూర్తిగా మిగలనీయండి". ముందుగా నిర్ణయించినట్టు తలల, విద్యుత్ కట్టడాలను విధ్వంసంచేయవద్దు అభిప్రాయప్రకటనద్వారా రహస్య సైనికోద్యమ సంస్థ ఆదేశించింది.

సంప్రదింపులు విఫలమైతే అనకట్టలను, పెట్రోల్ బావులను ధ్వంసంచేయడానికి తమ కార్యకర్తలు ఆయా ప్రదేశాలలో సిద్ధంగావున్నారని అందువల్ల ఈసందేశాలను ప్రసారం చేయవలసివచ్చిందని ఆ రేడియో వెల్లడించింది.

అల్జీరియాలో పరిస్థితులు చక్కబడిన వెంటనే యూరోపియనులకు క్షమాభిక్ష ఇవ్వగలమని రహస్య సైనికోద్యమ సంస్థ, జాతీయ విమోచన సంఘటన ప్రతినిధులు జరిగిన చర్చలలో డాక్టర్ చాకీముస్తాఫా హామీ ఇచ్చారు.

యూరోపియన్ దౌర్జన్య వాదులలో అల్జీరియా జాతీయ విమోచన సంఘటన చర్చలు జరపడం ఇదే ప్రథమం.

అల్జీరియాకు స్వాతంత్ర్యం లభించిన తర్వాత దాని శాంతి, భద్రతలను కాపాడడంలో యూరోపియన్‌లకు కూడా ముస్లింలతోపాటు సమానావకాశాలు వుంటాయని డా॥ ముస్తాఫా ప్రకటించారు.

ఈ రెండు వర్గాలమధ్య అతి రహస్యంగా రోజులనుంచి చర్చలు జరిగినట్టు తెలియవచ్చింది.

అల్జీరియాలోని యూరోపియన్‌లను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఇలా అన్నారు:

"కొద్దిరోజులలో మన దేశం భవిష్యత్తు నిర్ణయింపబడుతుంది. మన దేశచరిత్రలో నూతనాధ్యాయాన్ని ప్రారంభించబోతున్నాము. మన దేశ శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని అందరూ వాస్తవ విషయాలను గుర్తించాలి.

"భావి అల్జీరియాలో మీ రక్షణకు, భద్రతకు హామీ వుంటుంది.

మార్చి 19 వ తేదీన జరిగిన ఎవియన్ ఒడంబడికలు పూర్తిగా అమలు జరగడానికి అందరం కలసి కృషిచేద్దాము.

డిగోల్ ప్రకటన

ప్రెసిడెంట్ డిగోల్, తూర్పు ఫ్రాన్స్‌లో బెసాన్‌కన్‌లో నిన్న మాట్లాడుతూ విజ్ఞత జయిస్తుందని. అల్జీరియా సంక్షోభం అదృశ్యమవుతుందని అన్నారు.

అల్జీరియాలోని రెండు జాతులవారు తమ దేశ సౌభాగ్యానికి కలసిమెలసి కృషిచేసే కాలం సమీపించిందని ఆయన అన్నారు.

అల్జీరియా నేషనలిస్టు ప్రతినిధి చాకీ ముస్తాఫా ప్రకటన చేయడానికి ముందుగా డి గోల్ సైనికంగా చెప్పారు.

నేషనలిస్టు ప్రతినిధి ప్రసంగంపట్ల ఫ్రాన్సెట్ హర్షం

స్వతంత్ర అల్జీరియాలో యూరోపియన్‌లకు క్షమాభిక్ష ఇవ్వగలమని నేషనలిస్టు ప్రతినిధి ముస్తాఫాచేసిన ప్రకటనకు అల్జీరియాలోని ఫ్రెంచి హైకమిషనర్ నిన్న హర్షం వ్యక్తపరిచారు.

పౌర విమానయాన కార్యాలయంలో ప్లాస్టిక్ బాంబుప్రేలుడు

అల్జీర్స్‌లోని పౌర విమానయాన కార్యాలయ భవనాలలో నిన్న ప్లాస్టిక్ బాంబు ప్రేలుడు సంభవించినది.

ఈ ప్రమాదంలో ఎంతమంది మృతి చెందినదీ తెలియలేదు కాని ఎక్కువ నష్టం సంభవించివుంటుందని అనుకొంటున్నారు. డాక్టర్ చాకీ ప్రసంగానికిముందు ఈప్రేలుడు సంభవించింది. నిన్న ఉదయం జరిగిన ప్రేలుడు ప్రమాదంలో రెండు పాఠశాలలకు పూర్తినష్టం వాటిల్లినది.

పశ్చిమ ఇరియన్ విమోచన

సైనిక చర్య తీసికొనడానికి ఇండొనీసియా సంసిద్ధత

సింగపూర్, జూన్ 18— పశ్చిమ ఇరియన్‌ను విమోచనం చేయడానికి చివరి దశగా తన సైనికశక్తిని అంతటిని వినియోగించడానికి ఇండొనీసియా సంసిద్ధంగావున్నదని ఇండొనీసియన్ విదేశాంగ మంత్రి డాక్టరు సుబాంద్రియో చెప్పినట్టు జకర్తా రేడియో నేడు ప్రకటించింది.

పశ్చిమ ఇరియన్ వివాదాన్ని రక్తపాతం లేకుండా శాంతియుతంగా పరిష్కారం జరుపుకొనే నిమిత్తం తచ్చివారికి పంపిన అల్టిమేటమ్‌పై సమాధానానికి ఇండొనీసియా వేచివున్నదని. తచ్చివారు దీనిని (అల్టిమేటాన్ని) నిర్లక్ష్యంచేసిన పక్షంలో పశ్చిమ ఇరియన్ విముక్తికి తాము సైనికబలగాన్ని వినియోగించడంతప్ప వేరొకదారి లేదని ఆయన అన్నారు.

* * *

ఐక్యరాజ్యసమితి, జూన్17 — పశ్చిమ ఇరియన్ సమస్యపై తచ్చి - ఇండొనీసియన్ చర్చలను ఇకపై మాత్రం ఆలస్యం లేకుండా ప్రారంభించవలసిందని ఐక్యరాజ్యసమితి తాత్కాలిక ప్రధాన కార్యదర్శి ఉథంట్ నేడు టేబుల్‌ద్వారా ఇండొనీసియా ప్రెసిడెంట్ సుకర్నోకు విజ్ఞప్తి చేశారు.

జమ్మూ దగ్గర బస్సుప్రమాదం

23 మంది యాత్రికుల మృతి

జమ్ము, జూన్ 18—నిన్నఅర్ధరాత్రి దేవ ఇక్కడికి సుమారు డెబ్బయి మైళ్ళదూరంలో మూడువందల అడుగుల లోతున వున్న ఒక లోయలోకి ఒకబస్సు ప్రమాదవశాత్తు వొర్రి పడిపోగా 23 మంది యాత్రికులు మరణించారని, మరి 47 మంది స్వల్పంగా గాయపడినారని తెలియవచ్చింది.

దాదాపు ఏడువేల అడుగుల ఎత్తునఉన్న ఒక ప్రదేశంలో ఏర్పాటుచేసిన సుధ్‌నుహాదేవ్ ఉత్సవాన్ని చూడ్డానికి ఈ యాత్రికులు పెడుతున్నారు.

ఈ ప్రమాదంలో గాయపడిన వ్యక్తులను ఉథంపూరు ఆసుపత్రిలో చేర్చారు.



హైదరాబాద్, పూనా మండలాలకు చెందిన సెంట్రల్‌బ్యాంకి ఉద్యోగుల సంఘం వార్షిక మహాసభకు మొన్న హైదరాబాద్‌లో మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం

ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూన్ 17—

1962 మార్చి-ఏప్రిల్‌లలో జరిగిన ఈ క్రింది ఇంజనీరింగ్ పరీక్షలలో దిగువ రిజిస్టర్ నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనట్టు ఆంధ్ర యూనివర్సిటి రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు.

ఇంజనీరింగ్‌లో మొదటి పరీక్ష (ఓల్డ్ రెగ్యులేషన్సు)

పార్ట్-I

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులైనవారు:

272 73 79 80 81 83 86 87 89 90 92 93 99 300 01 02 03 05 08 10 12 14 17 20 24 to 28 30 32 33 34 38 to 46 48 to 53 57 60 61 63 64 68 69 71 72 82 83 84 86 88 93 to 93 95 97 401 03 04 06 08 11 13 14 16 17 19 to 22 27 29 30 31 32 35 36 54 55 57 60 to 72 74 75 76 78 81 82 83 86 87 91 92 94 95 97 to 502 04 05 06 08 09 10 12 14 17 19 21 to 27 29 31 32 33 37 to 43 47 48 51 52 53 57 58 61 62 64 65

మాథమెటిక్స్-1 లో ఉత్తీర్ణులు:

271 75 76 77 84 85 91 95 97 307 09 16 19 22 23 29 31 35 36 47 54 55 56 58 59 65 66 70 73 75 to 78 81 94 96 99 402 05 07 15 24 26 34 48 49 56 58 73 84 85 88 93 507 16 27A 45 54 63 68 72 78 79 80 85

మాథమెటిక్స్-II ఉత్తీర్ణులు

271 75 76 77 78 82 84 85 91 95 97 304 07 09 11 16 22 29 31 35 36 47 54 55 58 59 65 70 73 75 to 78 81 87 89 94 96 98 99 402 05 07 10 15 24 26 33 34 42 45 48 49 53 56 73 80 84 85 88 93 516 18 20 27A 36 45 54 56 63 67 69 71 72 78 81

ఫిజిక్సులో ఉత్తీర్ణులు

271 75 77 82 91 95 97 304 07 13 15 16 22 23 29 31 35 47 54 55 56 58 59 65 66 67 70 73 74 75 77 78 81 89 94 96 98 99 402 05 07 34 37 40 50 51 80 84 507 16 18 28 36 44 45 50 54 56 63 69 71 72

కెమిస్ట్రీలో ఉత్తీర్ణులు

275 to 78 85 94 95 304 07 11 13 19 23 31 35 56 58 59 65 73 75 81 89 94 96 98 407 24 33 34 37 39 41 42 44 45 49 56 59 80 84 85 88 93 503 07 11 15 16 18 20 27-A 28 36 44 45 54 56 66 72 73 76 77 83 84

అప్లయిడ్ మెకానిక్స్ - I లో ఉత్తీర్ణులు:

271 75 77 82 84 85 95 97 304 06 07 11 15 16 19 22 23 29 31 35 36 47 54 55 56 58 65 66 67 70 73 to 77 81 87 89 94 96 98 402 07 09 12 15 24 26 33 56 59 73 80 84 85 88 93 503 07 18 28 36 44 50 56 63 75 80

సివిల్ ఇంజనీరింగ్—I లో ఉత్తీర్ణులు:

271 75 77 82 84 85 91 95 97 304 06 07 09 11 13 16 19 22 23 25 31 35 36 54 55 56 58 59 67 70 73 75 76 77 81 87 89 94 96 98 402 05 07 09 10 12 15 24 26 33 34 56 58 59 73 80 84 85 88 93 503 07 11 15 16 18 27A 28 36 45 50 54 56 63 75 80 86.

ప్రాక్టికల్ జామెట్రీలో ఉత్తీర్ణులు:

271 75 76 77 78 84 85 94 95 97 306 15 16 19 22 23 29 47 54 55 56 58 65 66 67 70 74 78 81 89 94 98 99 402 05 15 24 26 33 34 42 43 45 56 58 80 84 85 88 93 503 07 11 15 16 18 20 27-A 28 44 45 54 56 63 69 74 80 82

డ్రిల్లింగ్ డ్రాయింగ్‌లో ఉత్తీర్ణులు:

271 85 91 94 97 304 06 07 11 13 15 16 19 22 23 29 31 35 36 54 55 56 65 66 67 70 73 74 75 77 78 81 87 89 94 96 98 402 07 09 12 24 26 33 34 56 58 59 80 85 88 93 507 15 16 18 28 45 63 71

మెషీన్ డ్రాయింగ్‌లో ఉత్తీర్ణులు:

271 75 to 78 82 84 85 91 94 95 97 304 06 07 09 13 15 16 19 22 23 29 31 35 36 47 54 55 56 58 59 65 66 67 70 73 74 75 77 78 81 87 89 94 96 98 402 05 07 09 10 12 15 24 26 33 34 56 58 59 73 80 84 85 88 93 503 07 11 15 16 18 20 27-A 28 44 45 50 54 56 63

సర్వేయింగ్‌లో ఉత్తీర్ణులు:

271 75 to 78 82 84 85 91 94 95 97 304 06 07 09 11 13 15 16 22 23 29 31 35 36 47 54 55 56 58 59 65 66 67 70 73 to 78 81 87 89 94 96 98 99 402 05 07 09 10 12 15 24 26 33 34 45 56 58 59 73 80 84 85 88 93 503 07 11 15 16 18 27A 28 36 45 50 54 56 63 80 86

వర్క్‌షాపులో ఉత్తీర్ణులు:

271 75 to 78 82 84 85 91 94 95 97 304 06 07 09 11 13 15 16 19 22 23 29 31 35 36 47 54 55 56 58 59 65 66 67 70 73 to 78 81 87 89 94 96 98 99 402 05 07 09 10 12 15 24 26 33 34 56

పార్ట్ I

59 59 73 80 84 85 88 93 503 07 11 15 16 18 20 27A 28 36 44 45 50 54 56 63

ఈ క్రింది రిజిస్టరు నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తర్వాత ప్రకటించబడును:

489A 90 96 513 30 35 49 59 60

పార్ట్ II

ఫస్ట్ క్లాస్:

589 91 600 07 08 09 16 17 25 38 39 43 44 45 52 56 64 69 70 71 78 79 81 86 91 93 95 701 26 27 31 35 36 37 41 43 59 60 72 79 84 88 92 97 99 802 06 07 11 18 23 24 25

సెకండ్ క్లాస్:

588 93 94 99 606 13 15 21 29 34 36 37 42 46 53 54 57 58 to 61 63 65 67 72 76 77 82 85 87 to 90 94 99 700 02 14 15 17 22 30 34 38 39 40 47 53 57 62 65 67 69 73 77 95 805 15 17 19 21

మాథమెటిక్స్ III లో ఉత్తీర్ణులు:

587 90 92 95 97 98 601 04 05 10 11 18 20 22 23 24 26 31 40 41 47 to 51 55 62 68 73 80 84 92 96 98 706 07 11 12 16 18 19 20 24 25 32 42 44 45 46 48 50 54 56 58 61 63 64 74 75 80 82 85 86 87 90 91 93 94 96 98 800 01 03 04 08 10 12 14 16 20 27 28 30 31

అప్లైడ్ మెకానిక్స్ II లో ఉత్తీర్ణులు:

587 92 97 605 12 18 22 24 26 31 32 35 47 49 50 51 55 62 68 80 92 703 08 18 19 25 29 44 45 46 50 54 56 63 64 74 75 80 81 82 86 87 90 91 94 96 98 800 01 04 09 14 27 29A

సివిల్ ఇంజనీరింగ్ II లో ఉత్తీర్ణులు

587 97 98 601 02 04 05 10 11 12 14 18 20 22 23 24 26 27 28 30 to 33 35 40 41 47 49 51 55 62 68 80 84 96 98 713 16 19 25 29 32 42 46 48 49 50 52 54 56 61 63 64 75 76 80 81 82 85 86 87 90 91 93 94 96 98 800 01 03 04 08 09 10 13 14 16 20 22 26 27 28

మెకానికల్ ఇంజనీరింగ్ II లో ఉత్తీర్ణులు:

587 90 92 95 to 98 601 02 04 05 10 11 14 18 20 22 23 24 26 27 28 30 31 32 35 40 41 47 to 51 62 68 75 80 83 84 92 96 98 708 13 16 18 19 20 23 24 25 29 32 42 44 45 46 48 50 52 56 61 63 64 66 70 75 76 80 81 82 85 87 90 91 93 94 96 98 800 01 03 04 08 10 12 13 14 16 20 22 26 27 29 31 32 33 34

సర్వేయింగ్‌లో ఉత్తీర్ణులు:

592 95 97 98 601 04 05 10 11 12 14 18 20 22 23 24 26 27 28 30 31 32 35 40 50 51 55 62 68 73 75 80 84 92 98 713 16 18 23 25 29 44 48 49 50 52 54 56 63 64 71 74 75 76 81 82 85 93 96 800 08 13 14 16 22

సివిల్ ఇంజనీరింగు డ్రాయింగులో ఉత్తీర్ణులు:

587 90 92 95 96 97 98 601 02 04 05 10 11 12 14 18 20 22 23 24 26 27 28 30 31 32 33 35 40 41 47 48 49 50 51 55 62 68 73 75 80 83 84 92 96 98 713 16 18 19 23 24 25 29 42 44 45 46 48 49 50 52 54 56 58 61 66 70 71 75 76 80 81 82 83 85 86 87 90 91 93 94 96 98 800 01 03 04 08 09 10 12 13 14 16 20 22 26 27 28

మెషీన్ డ్రాయింగులో ఉత్తీర్ణులు:

587 90 92 95 96 97 98 601 04 05 10 11 12 14 18 20 22 23 24 26 27 28 30 31 32 33 35 40 41 47 48 49 50 51 55 62 68 73 75 80 83 92 96 98 706 08 13 16 19 23 24 29 42 44 45 46 48 52 54 56 58 61 63 66 71 80 81 82 85 86 87 90 91 93 94 96 98 800 03 04 08 09 12 13 16 20 26 27 28

ఎస్టిమేటింగులో ఉత్తీర్ణులు

587 90 92 95 96 98 601 02 04 11 14 20 27 28 33 35 40 47 48 49 84 92 96 98 709 13 16 18 19 24 25 29 32 44 45 46 48 50 54 58 61 64 70 76 81 85 86 87 90 91 94 98 800 01 03 04 08 10 12 14 16 22 26 28

వర్క్‌షాపులలో ఉత్తీర్ణులు:

587 90 92 95 96 97 98 601 02 04 05 10 11 12 14 18 20 22 23 24 26 27 28 30 31 32 33 35 40 41 47 48 49 50 51 55 62 68 73 75 80 83 84 92 96 98 713 16 18 19 20 23 24 25 29 32 42 44 45 46 48 49 50 52 54 56 58 61 63 64 66 70 71 74 75 76 80 81 82 83 85 86 87 90 91 93 94 96 98 800 01 03 04 08 09 10 12 13 14 16 20 22 26 27 28

728, 751 రిజిస్టరు నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తర్వాత ప్రకటించబడుతాయి. 768 రిజిస్టరు నంబరుగల అభ్యర్థి ఫలితం ఆపివేయబడినది.

బాచిలర్ ఆఫ్ ఇంజనీరింగు డిగ్రీ పరీక్ష

పార్టు I

సివిల్ ఇంజనీరింగు

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు: 835 37 39 42 44 45 47 48 50 51 57 59 60 61 62 66 69 71 73 75 76 79 80 84 85 86 87 88 93 94 95 96 97 900 01 04 05 06 07 09 10 11 12 14 17 20 21 23 24 26 27 32 33

గణితంలో ఉత్తీర్ణులు:-841 52 65 70 83 89 90 91 92 99 930 31 34 38.

స్టాంగ్త్ ఆఫ్ మెటీరియల్స్, మరియు స్ట్రక్చర్స్‌థియరీ — I లో ఉత్తీర్ణులు:— 841 52 65 70 83 99 930 34 35-ఎ.

హైడ్రాలిక్స్‌లో ఉత్తీర్ణులు :- 841 52 65 70 83 99 925 30 31 34 35-ఎ 36 38.

జియాలజీలో ఉత్తీర్ణులు :— 870 83 930 31 34.

సివిల్ ఇంజనీరింగు I లో ఉత్తీర్ణులు:- 841 52 65 83 99 925 30 31

సివిల్ ఇంజనీరింగు II లో ఉత్తీర్ణులు: 841 52 65 70 83 99 925 30 31 34 35-ఎ.

సర్వేయింగు—1 లో ఉత్తీర్ణులు: 841 865 870 899 925 931 934 935—ఎ 937.

స్ట్రక్చరల్ ఇంజనీరింగు డిజైన్ మరియు డ్రాయింగ్—1 లో ఉత్తీర్ణులు: 841 852 865 870 883 899 925 930 931 934 935—ఎ.

ఎస్టిమేటింగు, క్వాంటిటీ సర్వేయింగు మరియు స్పెసిఫికేషన్స్‌లో ఉత్తీర్ణులు: 841 852 865 870 883 899 930 931 934 935—ఎ.

919 922 928 రిజిస్టరు నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తర్వాత ప్రకటించబడతాయి. 915 రిజిస్టరు నెంబరుగల అభ్యర్థి ఫలితం నిలిపివేయబడినది.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు: 939 40 41 42 43 45 46 47 48 49 50 53 56 61 64 65 69 71 73 74 75 76 78 80 81 83 84 86 87 89 90 91 93 94 95 96 97 98 1001 02 03 04 06 07 08 09 11 12 13 14 15 16 18 19 20 21 22

మాథమెటిక్స్‌లో ఉత్తీర్ణులు:

944 54 58 68 1000 05 17

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్ అండ్ థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్-1 లో ఉత్తీర్ణులు:

944 54 57 58 68 1017

హైడ్రాలిక్స్‌లో ఉత్తీర్ణులు :- 944 54 68 1000 05 17.

మెకానికల్ టెక్నాలజీ 1లో ఉత్తీర్ణులు:- 944 54 57 58 68 1000 05 17.

ఇంజనీరింగ్ ఎలక్ట్రానిక్స్ 1 లో ఉత్తీర్ణులు :- 968 1005.

ఎలక్ట్రికల్ మెషినరీ 1 లో ఉత్తీర్ణులు:- 944 54 58 1000 17.

మెటలర్జీ 1 లో ఉత్తీర్ణులు :- 944 54 57 58 68 1000 05 17.

ఇండస్ట్రియల్ ఎకనామిక్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్‌లో ఉత్తీర్ణులు :- 944 54 57 58 68 1000 05 17.

ఎలక్ట్రికల్ డిజైన్ అండ్ డ్రాయింగ్ 1 లో ఉత్తీర్ణులు :- 944 54 57 58 68 1000 05 17.

వర్క్‌షాప్స్ 1 లో ఉత్తీర్ణులు :- 944 54 57 58 68 1000 05 17.

951 రిజిష్టరు నంబరుగల అభ్యర్థి ఫలితము తరువాత ప్రకటింపబడును.

మెకానికల్ ఇంజనీరింగ్

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు: 1024 25 27 29 30 32 34 35 38 39 40 41 42 43 45 46 47 48 49 51 52 53 54 57 60 61 63 64 65 66 68 71 నుండి 77 79 80 82 83 88 89 90 93 94 95 96 98 99 100 02 03 04 05 06 08 09 10 11 13 14 16 17

హైడ్రాలిక్స్, హైడ్రాలిక్స్ మెషినరీలో ఉత్తీర్ణులు: 1139 45 50 52 62 71 72 77 80 81 87 206 13 26 27.

సర్వేయింగ్ IIలో ఉత్తీర్ణులు : 1139 45 50 52 62 71 72 77 80 81 87 206 13 26 27.

ఇరిగేషన్‌లో ఉత్తీర్ణులు : 1139 45 50 52 56 62 71 72 77 80 81 87 206 13 26 27.

శానిటరీ ఇంజనీరింగ్‌లో ఉత్తీర్ణులు : 1139 50 52 62 71 72 80 81 83 84 87 206 26 27 32

స్ట్రక్చరల్ ఇంజనీరింగ్‌లో ఉత్తీర్ణులు : 1145 52 56 62 87 206 13 26 27 33.

స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ డిజైన్, డ్రాయింగు II లో ఉత్తీర్ణులు : 1139 45 50 52 56 62 71 72 77 80 81 87 206 13 26 27

డిజైన్ డ్రాయింగ్ (ఇరిగేషన్, శానిటరీ ఇంజనీరింగు)లో ఉత్తీర్ణులు : 1139 45 50 56 71 77 80 81 82 233.

డ్రాయింగ్, ఎస్టిమేటింగ్ ప్రాక్టికల్ పరీక్షలలో ఉత్తీర్ణులు : 1139 45 50 52 56 62 71 72 77 80 81 87 206 13 26 27.

1137 75 78 88 93 97 200 01-ఎ 21 నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటింపబడగలవు.

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్

ఫస్ట్ క్లాస్ (ఆనర్స్‌తో): 1237 39 50 55 57 60 61 62 64 65 69 77 78 80 89 90 మరియు 91.

ఫస్ట్ క్లాస్ : 1235 36 38 40 41 44 47 48 49 51 52 54 58 59 66 72 76 79 81 82 83 86 87 88 94 మరియు 95.

సెకండ్ క్లాస్ : 1234 43 45 46 53 56 67 68 70 71 73 85 92 96.

మెకానికల్ టెక్నాలజీ II లో ఉత్తీర్ణులు : 1293.

హైడ్రాలిక్ మెషినరీలో ఉత్తీర్ణులు: 1242 84 93

ఎలెక్ట్రికల్ మిషినరీ II లో ఉత్తీర్ణులు : 1242 84

ఎలెక్ట్రికల్ పవర్ I లో ఉత్తీర్ణులు: 1242 84 93.

ఎలెక్ట్రికల్ పవర్ II లో ఉత్తీర్ణులు: 1242 84 93

వాటర్ పవర్ ఇంజనీరింగ్‌లో ఉత్తీర్ణులు : 1242 84 93.

ఎలక్ట్రికల్ మెజర్‌మెంట్స్‌లో ఉత్తీర్ణులు: 1242 84 93

ఇంజనీరింగ్ ఎలెక్ట్రానిక్స్ II లో ఉత్తీర్ణులు : 1242 84 93.

ఎలెక్ట్రికల్ డిజైన్, డ్రాయింగ్ II లో ఉత్తీర్ణులు : 1242 84 93.

వర్క్‌షాప్స్‌లో ఉత్తీర్ణులు : 1242 84 93.

II - ఎ

యూనివర్సిటీ కోడ్ వాల్యూమ్ II లో చాప్టర్ L X X — సెక్షన్ 17 బి క్రింద - పార్ట్ II (49-52).

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో అదిషనల్ బ్రాంచికి హాజరైన టెలికమ్యూనికేషన్ (గ్రాడ్యుయేట్లు).

992 1274 నెంబర్లుగల అభ్యర్థులుఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ బ్రాంచిలో ఫస్టు క్లాస్ (ఆనర్స్)లో ఉత్తీర్ణులు అయ్యారు.

మెకానికల్ ఇంజనీరింగ్

ఫస్ట్ క్లాస్ (ఆనర్స్‌తో) :- 1301 02 03 11 24 25 29 33 35 36 41 45 53 56 58 64 65 66 68 69 71.

ఫస్ట్ క్లాస్ :- 1299 1300 08 10 13 18 26 28 37 38 40 46 49 50 52 54 57 59 61 62 70.

సెకండ్ క్లాసు : 1306 09 12 14 16 17 20 21 22 23 27 30 31 32 34 42 43 44 47 48 55 63 67.

హైడ్రాలిక్ మెషినరీ లో : 1305 07 51.

హీట్ ఇంజన్స్ IIలో : 1307 51 72.

ఆటో మోటైల్ ఇంజనీరింగులో: 1305 07 51.

ఎలక్ట్రిల్ టెక్నాలజీ II లో : 1305 07 51.

వర్క్‌షాప్ ప్రాక్టీస్,మెషిన్ టూల్స్‌లో: 1305 07 51.

థియరీ ఆఫ్ మెషీన్‌IIలో : 1305 51

ఇంజనీరింగ్ ఎకనామిక్స్‌లో: 1305 07 51

అప్లయిడ్ ఎలెక్ట్రానిక్స్‌లో : 1305 07 51

డిజైనింగ్, డ్రాయింగ్ IIలో, 1307 మాత్రమే

వర్క్‌షాప్స్ II లో : 1305 07 51

ఈ దిగువ రిజిస్టర్ నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలను తర్వాత ప్రకటిస్తారు.

1297 1315 1360

టెలి - కమ్యూనికేషన్ ఇంజనీరింగ్

ఫస్ట్ క్లాస్ (ఆనర్స్‌తో): లేదు.

ఫస్ట్ క్లాస్: 1373 74 78 80 82 84 91

సెకండ్ క్లాస్: 1375 85 87 89 90 92 93 94 95

హెచ్. ఎస్. మెజర్‌మెంట్స్‌లో: 1376 83 97

ఎలెక్ట్రానిక్ ఇంజనీరింగ్ IIలో: 1383

రేడియో కమ్యూనికేషన్ I లో: 1376 83 97.

రేడియో కమ్యూనికేషన్ IIలో: 1376 97.

వైర్ కమ్యూనికేషన్ (టెలిఫోన్): 1383 97.

కమ్యూనికేషన్ డిజైన్, డ్రాయింగ్: 1376 83 97.

ఎలక్ట్రికల్ టెక్నాలజీ II లో: 1376 83 97.

ట్రాన్స్‌మిషన్ సర్క్యూట్స్‌లో 1376 83 97.

అడ్వాన్స్‌డ్ ఎలెక్ట్రానిక్స్‌లో: 1376 83 97.

వర్క్‌షాప్స్ II లో: 1376 83 97.

ఈనెంబరు గల అభ్యర్థి ఫలితాన్ని తర్వాత ప్రకటిస్తారు. 1398.

శ్రీ టి.టి.కృష్ణమాచారి

న్యూఢిల్లీ, జూన్ 18— కేంద్ర మంత్రివర్గ కార్యాలయంలో ఒక ప్రత్యేక ఆర్థిక సమన్వయశాఖను ఏర్పాటుచేస్తూ రాష్ట్రపతి ఉత్తర్వు జారీచేశారు.

పోస్టుపోలియోలేని మంత్రి శ్రీ కృష్ణమాచారి ఈ శాఖను నిర్వహిస్తారు.

ప్రధానమంత్రి నూచించగల ఆర్థిక శాఖల వ్యవహారాలలో మధ్య సమన్వయ సాధనకు ఈ శాఖ కృషిచేస్తుందని అధికారప్రకటనలో వివరించారు.

ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్ రాఫిల్

రాఫిల్ టిక్కెట్ల అమ్మకం ముగింపు తేదీ : 1-11-1962

కౌంటర్ ఫాయిల్స్, రెమిటెన్సుల స్వీకారానికి ఆఖరు తేదీ : 1-12-1962

డ్రా తేదీ : 31—12—62

ఈ పై తేదీలలో ఎట్టి మార్పు ఉండదు.

టిక్కెట్ల కొరకు : "జిల్లా రాఫిల్ కమిటీ"

C/o జిల్లా కలెక్టర్స్ కార్యాలయాలకు

(ఆంధ్రప్రదేశ్ అంతటా) లేక

ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్ (రాఫిల్ కమిటీ)

ఫతేమైదాన్ పెవిలియన్, హైదరాబాదు రు

డ్రా యండి.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor: Narla Venkateswara Rao



మీ ఉత్తరాలు పెందరాళే పోస్టు చేయండి

సరిగ్గా తపాలు కట్టేవేళకు అసంఖ్యాకంగా ఉత్తరాలు, పార్సెళ్ళు వచ్చిపడితే పోస్టాఫీసువారికి చాలా యిబ్బందిగా వుంటుంది. అందువలన కొన్ని ఆ రోజు టపాలో వెళ్ళలేకపోవచ్చునేమో కూడా.

పెందరాళే పోస్టు చేస్తే మీ ఉత్తరాలు ఆ రోజే బయలుదేరడానికీ, ఆలస్యం లేకుండా గమ్యస్థానం చేరడానికీ వీలు కలుగుతుంది.

ప్రాసిన ఉత్తరాలు ఎప్పటికప్పుడే పోస్టుచేసి, చివరి క్షణంలో రద్దీపెర్పడకుండా సహాయం చేయండి.

మీ సౌకర్యం కోసం మాతో సహకరించండి

తంతి, తపాలా శాఖ

DA 62/166